




అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 08 మే 2023




బీజేపీని గద్దె దింపాల్సిందే...

మేడే స్ఫూర్తితో ఉద్యమాలు జరగాలి
గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాల్సిందే
సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం...
భూపాలపల్లిలో మేడే వారోత్సవాల ముగింపు సభ









నవతెలంగాణ-భూపాలపల్లి

దేశ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దే దింపాల్సిందేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో ఉద్యమాలు జరగాలని శ్రమజీవుల రాజ్యాన్ని స్థాపించాలని జిల్లా కేంద్రంలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాల్సిందేనని వీరభద్రం అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ అంగడి మైదానంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మేడే వారోత్సవాల ముగింపు సభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ తో కలిసి తమ్మినేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి గణేష్ చౌక్, అంబేద్కర్ సెంటర్ మీదుగా సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభకు భారీ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ విధానాలను అవలంభిస్తున్న బీజేపిని ఓడించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. భూపాలపల్లి జిల్లాలో అత్యంత పేదరికంలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించివ్వాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ వాగ్దానాన్ని అమలు చేయాలని, ఖాళీ స్థలంఉన్న ప్రతి పేదవాడికి 5 లక్షల రూపాయలు. మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని బిజెపి మతోన్మాద శక్తులను కూల్చివేయాలన్నారు. దేశ సంపదనంతా అదానీ, అంబానీలకు కట్టబెడుతూ, దేశ ప్రజలపై భారాలను మోపుతోందదన్నారు. దేశంలో 23కోట్ల మందిని పేదలుగా చేశారన్నారు. దేశంలో దళితులు, గిరిజనులపై దాడులు చేపిస్తూ, కులాలు, మతాల పట్ల చిచ్చులు పెట్టడంతో పాటు బీజేపీ ఎంఎల్ఏలు, ఎంపీ లు, మంత్రులు తినేతిండి-పై, వేసుకునే బట్టలపై అధిపత్య చిచ్చుపెట్టి దేశాన్ని మతోన్మాద దేశంగా మార్చేందుకు కుట్ర పన్నుతోందన్నారు. పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ల నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలు పూర్తిగా తమ రిజర్వేషన్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నిత్యావసర సరుకులు, పెట్రోల డిజిల్, వంట నూనె, వంట గ్యాస్ ధరలు మూడింతుల పెరి గాయన్నారు.

అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ.... కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిర్లక్ష్యం చేసిందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రవేటికరిస్తుంది. జీరో అకౌంట్ లో ఒక్కొక్క అకౌంట్‌కు 15 లక్షలు ఇస్తామని చెప్పి మోసగించిందన్నారు. పెద్ద నోట్లను రద్దు చేసి ప్రజల మీద పెనుబారం మోపిందన్నారు. ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నదన్నారు. 49 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాల మార్పు చేయటం అన్యాయం అన్నారు. రోజుకూలి 176 రూపాయలుగా మోడీ ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. జిల్లా కేంద్రంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. ఇల్లు కట్టుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షలు ఇచ్చేవరకు ఉద్యమాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు.

అనంతరం మేడే ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్, వెలిశెట్టి రాజన్న, చెన్నూరి రమేష్ ,కం పేట రాజన్న, దామెర కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్, శ్రీకాంత్, వినయ్, మల్లన్న , రాజేందర్, ప్రీతి, వార్డు కమిటీ మెంబర్స్ శ్రావణ్ , రవికుమార్ ,నరేష్ రమేష్, కోమల, విజయలక్ష్మి, ఓదక్క ,రజిత, వెంకటేష్, శ్రీ వేణి, రమేష్ ,ఉషారాణి స్వర్ణలత వాలంటీర్స్ నీలిమ సుజాత వైష్ణవి మౌనిక, కవిత, స్వాతి, కళ్యాణి, విలాసిని, సునీత, మానస, వసుంధర, లావణ్య స్రవంతి, రజిత ,శతి, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో 'పుట్ట మధు' పర్యటన

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని పలు కార్యక్రమాలలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదివారం పర్యటించారు. గారేపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొండ వెంకటేశ్వర్లను పరామర్శించారు. అట్టెం పోచయ్య మనవరాలు కర్ణ వేద మహెూత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు. ఏవీఎస్ గార్డెన్‌లో కార్తీక్ మిధున వివాహ మహెూత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పుట్ట మధు వెంట జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, సింగిల్ విండో వైస్ చైర్మన్ స్వామి, వెంకట స్వామి, సడవలి, నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.



డీఎంహెచ్ఓ అప్పయ్య ఉదారత....

• జిల్లా గ్రంధాలయంకు రూ.5వేలు అందజేత

నవతెలంగాణ - ములుగు

నిరుద్యోగుల స్టడీ మెటీరియల్స్ కోసం జిల్లా గ్రంధాలయంకు 5వేల రూపాయలను డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య ఆదివారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌కు అందించారు. జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో పోరిక గోవింద్ నాయక్‌ని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి లైబ్రరీని సందర్శించారు. అందులో ఉన్న పుస్తకాలను,పత్రికలను,స్టడీ మెటీరియల్స్ పరిశీలించారు. అనంతరం గ్రంధాలయ వివరాలు అడిగి తెలుసుకొన్నారు. స్టడీ మెటీరియల్స్ కొనుగోలు చేసి నిరుద్యోగులకు ఉపయోగపడేవిదంగా తీర్చిదిద్దాలని కోరారు. సహాయం చేసిన అప్పయ్యకి గోవిందనాయక్ కతజ్ఞతలు తెలిపారు.



పోలీసుల పాత్ర అమోఘం : వెంకట పాపిరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవాలను పోలీసుల పాత్ర అమోఘం అని బొడ్రాయి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు ఈదునూరి వెంకట పాపిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు ను కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ కొంతమేర వివాదాస్పదంగా మారిన ఈ కార్యక్రమాన్ని ఇరు వర్గాలను సంజాయించడంలో ఎస్సై కరుణాకర్‌రావు చాకచక్యంగా వ్యవహరించి సమస్యను సద్దుమణిగేలా చేశారని అన్నారు. గత మూడు రోజులుగా పోలీసులు సిబ్బందిని ఈ కార్యక్రమానికి పురమాయించి కార్యక్రమం అంతా నిర్విరామంగా సాగేందుకు దోహద పడిన పోలీసులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై కరుణాకర్ రావు మాట్లాడుతూ సామరస్యంగా ఉంచాలని శాంతిభద్రత సమస్య తలెత్తకుండా పనిచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు కుల సంఘాల సభ్యులు ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

• తహరాపూర్ లో విషాదఛాయలు

నవతెలంగాణ - శాయంపేట

ద్విచక్ర వాహనంపై వివాహ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న యువకుడు వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన సాంబారి సదానందంకు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు సాంబారి వినోద్ (28) సెంట్రింగ్ పని చేస్తూ తండ్రికి చేయూతనిస్తున్నాడు. ఆదివారం మిత్రుని వివాహ శుభకార్యానికి వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వస్తుండగా కొత్తగట్టు స్టేజి సమీపంలో వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుమారుడి మరణంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. వినోద్ మతితో గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



అనుదీప్ శర్మకు జాతీయస్థాయి ఉగాది పురస్కారం

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు అనుదీప్ శర్మ జాతీయస్థాయి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తరాఖండ్ లోని భారతదేశంలోని గంగా నది పుష్కరాల సందర్భంగా హరిద్వార్ లో తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఉగాది పురస్కారాల పంపిణీ కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. ఈ వేడుకలలో అనుదీప్ శర్మకు ఉత్తమ జాతీయ కాలసర్ప దోష పురోహితారత్న బిరుదుతో పాటు సువర్ణ కంకణాన్ని ఉత్తరఖండ్ రాష్ట్ర మంత్రి, హరిద్వార్ ఎమ్మెల్యే మదన్ కౌశిక్, తెలుగు, బాలీవుడ్ చలనచిత్ర నటీనటులు అందజేశారు. జాతీయ ఉగాది పురస్కారం అందుకున్న అనుదీప్ శర్మను స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసిలు మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, పురోహితులు పల్నాటి జలంధర్, గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలి

• రైతుల ధర్నా రాస్తారోకో... కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం: ఆర్డీవో



నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్ నుండి హెచ్చీ గ్యాస్ మీదుగా వంగిడిపల్లి రోడ్డు నిర్మాణం పనులను నిలిపివేయాలని రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం మండలంలోని కమలాపూర్ నుండి హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ మీదుగా పంగిడి పల్లికి సుమారు 3 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు నడుస్తుండడంతో విస్తరణలో భూమి కోల్పోతున్న రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు, న్యాయవాది కలకోటి మహేందర్ మాట్లాడుతూ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మా పట్టా భూమిలో మట్టి పోసి రోడ్డును విస్తరింప చేస్తున్నారని మండిపడ్డారు. భూ సేకరణ చట్ట ప్రకారం భూ యజమానికి నోటీసులు ఇచ్చి పనులు చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పట్టా భూమిలో నుండి అక్రమంగా రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారని మండి పడ్డారు. హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ కోసం ఇప్పుడు 36 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ కు నిత్యం నడిచే వాహనాల ద్వారా దుమ్ము దూళి వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని గ్యాస్ ప్లాంట్‌కు రోడ్డును మార్చాలని ఉన్నత అధికారులను కలిసినప్పుడు హెచ్పి సిఎల్ గ్యాస్ ప్లాంట్‌కు ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేస్తామని గతంలో ఉన్నతాధికారుల హామీ ఇచ్చారని అన్నారు. సునీల్ కుమార్ రైతు మాట్లాడుతూ 826/బీ సర్వేనెంబర్ నుంచి గతంలోని పంగిడిపల్లి రోడ్డుకు రెండు గంటల భూమిని కోల్పోయినట్లు ఆర్ అండ్ బి అధికారుల దష్టికి తీసుకుపోయిన ఎటు వంటి చర్యలు చేపట్టకపోగా ఇప్పుడు కూడా తన పట్టా భూమిలో నుండి రోడ్డు విస్తరణ పనులు చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం భూ బాధిత రైతులు ఆర్డిఓ వాసు చంద్ర కు కలిసి రోడ్డు విస్తరణ పనులు ఆపాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆర్డీవో వాసు చంద్ర తాసిల్దార్ రాణి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఇట్టి విషయమై ఆర్డిఓ ను వివరణ కోరగా రైతుల భూమిలో నుండి రోడ్డు విస్తరణ జరుగుతున్న పడలోని పరిశీలించి కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులను నిలిపివేయమని చెప్పారు. ఇట్టి విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కిరణ్ కుమార్, బాలయోగి, శనిగరపు రవి, రమేష్, మాట్ల చంద్రమౌళి, మంద కుమారస్వామి, సరోజనమ్మ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరిగి పనుల్లోకి తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విశ్వేశ్వర సర్వీస్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం, లస్కర్ బజార్,హనుమకొండ లో 30 సంవత్సరాలకుపైగా పనిచేస్తున్న సుమారు 20మంది కార్మికులను ముందస్తు నోటీసు ఇవ్వకుండా యాజమాన్యం వారు లీజుకు ఇచ్చామని అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి పనిలోకి తీసుకుని, పని భద్రత కల్పించాలని ఆదివారం పెట్రోల్ బంక్ ఆవరణలో సిటీ పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్(సిఐటియూ) నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి హాజరై మాట్లాడుతూ హనుమకొండ ప్రాంతంలోని వివిధ పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు జరగడంలేదని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేదని, కార్మికులతో ఎక్కువ పని గంటలు పని చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని వాపోయారు. కొన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యం వారు 8, గంటల పనికి బదులు 12 గంటలు, 24 గంటలు పని అమలు చేపిస్తున్నారని ఈ విధానం కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్మికులను అక్రమంగా తొలగించడం సరికాదన్నారు. అక్రమ లీజును రద్దు చేయాలని కోరారు. లేదంటే కార్మికులందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిటీ పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాక నారాయణ,కే. దయానంద్, కాశబోయిన కొమురయ్య, బుర్ర గోవర్ధన్, బి సతీష్, ఎం వెంకటేష్, ఏ వెంకటేశ్వర్లు, కే శ్రీనివాస్, ఎండి మోయిన్, ఎం రమ, టి విజయ, రచన, ఏం రేవంత్, రంజిత్, సరళ, విజయలక్ష్మి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

• వ్యకాసా జిల్లా అధ్యక్షులు సారంపెల్లి వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ రాంనగర్‌లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు సారంపెల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల లో ఉపాధి హామీ పనులు సరిగా జరపడం లేదని,చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అలా జరుగకుండా ప్రజలను వ్యవసాయ కార్మిక సంఘం తరుపున ఎప్పటికి అప్పుడు చైతన్యం చేస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ వ్యవసాయ కూలి రేట్లు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనిరోజులను 200 రోజులకు పెంచాలని అన్నారు. మే 15 నుండి 25 వ తారీకు వరకు జిల్లా లోని వివిధ గ్రామాల సమస్య ల ను తెలుసుకోవడానికి బైక్ యాత్ర చెయ్యాలని జిల్లా కమిటీలో తీర్మానం చేసారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చిలుక రాఘవులు , గబ్బేట సతీష్, ఈర్ల సురేందర్, వేలు రజిత, జూకంటి పద్మ,దేవర లత, అజ్మీరా బిక్షపతి, జోరిక మొగిలి, సుధాకర్,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

10వ రోజు నిరవధిక సమ్మెలో వంట వార్పు




నవతెలంగాణ-మల్హర్‌రావు

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 10వ రోజుకు చేరింది.కార్యాచరణలో భాగంగా మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని దుబ్బపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర ప్రమీల రాజునాయక్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ,అన్నదానం చేసి, శీతల పానీయాలు అందించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడారు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత నాలుగు సంవత్సరాలగా సర్పంచ్ లతో కలిసి గ్రామాల అభివద్ధికై చాలా నిబద్ధతతో పని చెస్తున్నారని చెప్పారు. వారు ఎప్పటికప్పుడు సర్పంచ్ లతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక ప్రజాసంక్షేమ పథకాలను, కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసారని తెలిపారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ జీవో ఇచ్చి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శ్యామల్ సింగ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, యూత్ సభ్యులు భూక్య సుమన్ నాయక్, అజ్మీర సనత్ నాయక్,రాజు నాయక్ పాల్గొన్నారు.

కార్యదర్శుల ఆరాటం ఆగని పోరాటం

గణపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల రోజు కోక వినూత్న రీతిలో. నిరసన తెలుపుతున్నారు. పంచాయతీ కార్యదర్శులను గత నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని వారిని నట్టెట ముంచాడన్నారు. తమ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరించాలని వేడుకున్నారు సమ్మె న్యాయబద్ధంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. పంచాయతీ కార్యదర్శులు శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్యశ్రీ, సరిత, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

సీతారామరాజు ఎందరికో ఆదర్శం : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-హన్మకొండ/సుబేదారి

అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులకు ఆదర్శం అని డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. ఆదివారం 49 వ డివిజన్ ప్రగతినగర్ లో డివైఎఫ్ఐ హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి త్యాగాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకుని పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అల్లూరి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. సీతారామరాజు విప్లవం విజయవంతం కాకపోయినా, ఆయన ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయి. సన్యాసి జీవితం గడిపిన రాజు, తన స్వీయ ముక్తి కంటే, అణగారిన ప్రజల సాంఘిక, ఆర్థిక విముక్తికి కషి చేయ డమే తన విద్యుక్త ధర్మమని భావించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు చిలుక జంపన్న, శివరాత్రి కర్ణకర్, రచపుడి యువన్, పండగ శివాణి, ప్రణయ్, రాధిక, సునీత, రాధికా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా

• పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల ఆరోగ్యానికి సీఎం కేసీఆర్ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నగరబోయిన భద్రమ్మ కు రూ.65000 మంజూరు చేపించి ఎల్‌ఓసి లెటర్ ను ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కుటుంబ సభ్యులకు అందించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని గత ప్రభుత్వాల హయాంలో సిఎం సహాయనిధి అంటే ఆంధ్ర ప్రాంతానికే పరిమితం అయ్యేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో కార్పొరేట్ హాస్పిటల్స్ కి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ని తీర్చిదిద్దుతుకుం టున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీలో లభించని చికిత్స కోసం పేదలు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్తే సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నట్టు తెలి పారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్ రావు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఐద్వా, డివైఎఫ్ఐ ర్యాలీ, రాస్తారోకో

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

రెజ్లర్ల పై జరిగిన వేధింపుల పట్ల నిరసన తెలుపుతూ గోపాలపురం నుంచి కేయూ క్రాస్ వరకు ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ, రాస్తారోకో చేపట్టారు. ఐద్వా మండల కార్యదర్శి ఉమా అధ్యక్షతన ధర్నా చేపట్టగా జిల్లా నాయకురాలు రజిత పాల్గొని మాట్లాడారు. రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.మోడీ ప్రభుత్వం మహిళలకు ఎందుకు రక్షించడం లేదు అని ప్రశ్నించారు. రెజ్లర్లకు న్యాయం చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పులిచేరు కుమార్, వల్లెపు లక్ష్మణ్, మండల సభ్యులు భాగ్యలక్ష్మి , సునీత, విజయ, శ్రీమాతా, సంపూర్ణ, రాణి, రాధిక, సరిత, స్రవంతి, పావని, సంధ్య, శ్రీలత, స్వప్న, అనూష, మానస, పావని మొదలగున వారు పాల్గొన్నారు



దంపతులకు వేద పండితుల ఆశీర్వాదం

• ఘనంగా అష్టదిక్పాలకారాధన

నవతెలంగాణ-మంగపేట

నూతన దంపతులైన లక్ష్మీనసింహాస్వామి ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ అమ్మవార్లను వేద పండితులైన అర్చకులు ఆశీర్వదించే 'సదస్యం' ఊంజల్ సేవ, రమాసహిత సత్యనారాయణస్వామి స్నపనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ యాగశాలలో ఆధర్యులు అమరవాది మురళీకష్ణమాచార్యులు, రుత్వికుల బ్రుందం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు చతుస్థానార్చన, మహానివేదన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సదస్యంలో బాగంగా నూతన దంపతులైన స్వామి అమ్మవార్లకు వేదాశీర్వచనం(సదస్యం) ఉంజల్ సేవ, లక్ష్మీహయగ్రీవ స్తోత్రపారాయణం, హవనం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, ఈశ్వరచంద్ శర్మ రామానుజ దాసు, పవన్కుమారాచార్యులు, వెంకటనారాయణ శర్మ, రుత్వికులు పెరంబుదూరు మదన్మోహనాచార్యులు, పవన్కుమారాచార్యులు, రామనర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కాలమల రాజశేఖరశర్మ వెంకటనారాయణశర్మ, రాజీవ్ ఫణిశర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ రామానుజ దాసు, సిబ్బంది సీతారాములు, సుధీర్, గణేష్, అజయ్, నవీన్, నాగార్జున, నర్సింహారావు పాల్గొన్నారు.

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. భూపాలపల్లి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామంలోని మొరంచ బ్రిడ్జి వద్ద అధిక వేగంతో వస్తున్న కారు ప్రయాణికుడిని ఢీకొట్టడంతో రాంపూర్ గ్రామానికి చెందిన చెరుకు సిద్దయ్య (48) అక్కడికక్కడే మృతిచెందాడు. సిద్ధయ్య పరకాలలోని బంధువుల వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో కాళేశ్వరం నుంచి వస్తున్న కారు అతి వేగంగా వచ్చి ఢీకొంది. ధీంతో సిద్దయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాలలు ఐక్యతగా ఎదగాలి

నవతెలంగాణ-మంగపేట

మాలలు ఐక్యతగా ఎదిగా ఆర్థికాభివద్ధి సాధించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగెర్ల రాజారత్నం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి రాజారత్నం హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మాలలు గౌరవంగా ఉంటూ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఏ ఒక్కరికి సమస్య వచ్చినా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె నాగరాజు, భాను, ఎడ్ల నరేష్, జానపట్ల విష్ణు, చిట్టిమల్ల బాలు, బోడ ప్రవీణ్, రాము, బోడ నవీన్, బోడ శ్రీను, ఉగ్గుమల్ల గణేష్, నాగెల్లి పరుశరామ్, బూర్గుల ప్రవీణ్, ఎడ్ల నవీన్, మద్దెల యాకయ్యలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కోసం 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కషి చేయాలి అని వేడుకున్నారు. మంథని నియోజకవర్గంలో అనేకమంది మున్నూరు కాపుల అభివద్ధికి కషి చేస్తున్న శ్రీధర్ బాబుకి ఎల్లప్పుడు అండదండ ఉంటామని తెలిపారు. మున్నూరు కాపులకు భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందించాలని శ్రీధర్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వాల శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, , కొట్టే శ్రీశైలం, చీమల వెంకటస్వామి, చీమల రాజు, కొట్టే శ్రీహరి, సర్పంచ్ అంగజాల అశోక్, జంగిలి నరేష్, ప్రభాకర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

పలిమెల అభివృద్ధికి జెడ్పీ చైర్మెన్లు కృషి

నవతెలంగాణ-పలిమెల

త్వరలో హనుమాన్ టెంపుల్ నిర్మాణానికి నిధులు, అప్పాజీపేట నుండి ఆర్అండ్‌బి రోడ్ వరకు రహదారి నిర్మాణం, మండలంలోని అన్ని గ్రామాలకు కమ్యూనిటీ హాళ్లు, రహదార్ల నిర్మాణానికి ప్రతిపాదనలు, లక్ష్మీ దేవర గుడికి నిధులు మంజూరుతో మండల ప్రజల కోరిక నెరవేరిందని సర్పంచ్ జవ్వాజి పుష్పల తిరుపతి తెలిపారు. భూపాలపల్లి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్లు జక్కు శ్రీహర్షిని రాకేష్, పుట్ట మదు సహకారంతో పలిమెల గ్రామపంచాయతీ బోడాయిగూడెం గ్రామంలోని లక్ష్మీ దేవర గుడికి రూ.5లక్షలు త్వరలో మంజూరు కానున్నాయన్నారు. జెడ్పీ చైర్మెన్ల చొరవతో మండలంలోని అన్ని గ్రామాలకు మహర్దశ రానుందన్నారు. స్తానిక గ్రామపంచాయతీలోని బోడాయిగూడెం గ్రామంలో లక్ష్మీదేవర గుడి నిర్మించాలన్న తనకోరిక నెరవేరిందన్నారు. నిధులు మంజూరు కోసం కషి చేసిన జడ్పీ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ



2

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 08 మే 2023

సమ్మెకు రేషన్ డీలర్లు సిద్ధం ?

• సకాలంలో అందని బిల్లులు

• కమిషన్ కరెంట్ బిల్లులకే సరి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇప్పటికే పలు శాఖల్లో సిబ్బంది తమ సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె బాట పట్టడంతో ఆ శాఖల్లో పాలన అస్తవ్యస్తంగా మారుతోంది.ప్రస్తుతం జేపీఎస్, విఓఏల నిరవధిక సమ్మెలు కొనసాగుతుండగా వీఆర్ఏలు తమకు పేస్కేల్, పదోన్నతులు పలు డిమాండ్లతో మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వారు సమ్మెను సిద్దమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ తరుణంలో రేషన్ డీలర్లు తమకు గౌరవ వేతనం ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ తో సమ్మెను సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

మండలంలో మొత్తం 19మంది రేషన్ డీలర్లు ఉన్నారు. గతంలో 9 రకాల సరుకుల పంపిణీ జరిగింది. ప్రస్తుతం కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. క్వింటాలుకు రూ.70 మాత్రమే కమిషన్ చెల్లిస్తున్నారు. అందులో హమాలి దిగుమతి రూ.10 పోను రూ.60 మాత్రమే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక షాపుకు 80 క్వింటాళ్లు కేటాయిస్తే దాంతో కమిషన్ రూ.5,600 వస్తే అందులో ఇంటి అద్దె రూ. 2,500 పోను, హమాలి చార్జీలు రూ.800 పోతే డీలర్ కు మిగిలేది రూ.2,300. కాగా దానిలో కరెంట్ బిల్లు, ఇతరత్రా పోను నెలకు రూ.2వేలు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోజుకు వంద రూపాయలు రావడం లేదంటున్నారు. దీనికి తోడుగా ఉచిత బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది.



సమస్యలతో సతమతం..సమ్మెకు సిద్ధం

వచ్చే కమిషన్ సరిపోక అద్దె,కరెంట్ బిల్లులు, ఇతరత్రా వాటితో నానా తంటాలు పడుతున్నారు.దానికి తోడు తూకంలో తేడా ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేసిన ప్రభుత్వం స్పందించలేదని డీలర్లు వాపోతున్నారు. డీలర్లు సమస్యల సాధనకై జెఏసీ ఆధ్వర్యంలో జూన్ నెల నుంచి నిరవధిక సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నట్లుగా ఆ సంఘము నాయకులు చెబుతున్నారు.డీలర్ల సమ్మె విషయంపై ప్రభుత్వం ముందే నిర్ణయం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందా లేదా అనే విషయం వేచిచూడాల్సిందే.

రేషన్ డీలర్ల ప్రధాన డిమాండ్లు ఇవే...

గౌరవ వేతనం ఇవ్వాలి. బియ్యం దిగుమతి హమాలి చార్జీలు ప్రభుత్వమే భరించుకోవాలి. విద్యావంతులను వారి శాఖపరమైన సేవలో నియామకం చేయాలి. ప్రతి డీలర్ కు హెల్త్ కార్డు ఇవ్వాలి. బియ్యంతోపాటు ఇతరత్రా సరుకులు పంపిణీ చేయాలి. షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా మార్చాలి. పట్టణంలో రూ.60వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.45 వేలు ఇవ్వాలి. అనే ప్రధాన డిమాండ్లతో సన్నద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాల

గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు గత మూడు రోజుల నుండి మండలంలోని జడల్ పేట, భీష్మ నగర్ లలో జరుగుతున్న భూలక్ష్మి మహాలక్ష్మి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఎంతో వైభవపేతంగా జరుపుకుంటున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి, పూర్ణితులవుతున్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.



అనంతరం విగ్రహల దాతగా రూ 50 వేల నగదును విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి గ్రామ పెద్దలు విరాళాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంటా ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి మాఫియాపై చర్యలేవీ ?: సీఐటీయూ

నవతెలంగాణ-వెంకటాపురం

విధుల్లో ఉన్న రెవెన్యూ సహాయకులపై మట్టి మాఫియా దాడులకు పాల్పడి నాలుగు రోజులైనా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహచారి విమర్శించారు. ఆదివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగురోజుల క్రితం అక్రమంగా మట్టి తొలకలు జరుగుతున్నాయి అనే సమాచారం రెవెన్యూశాఖ ఉన్నతాధికారులకు అందింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూశాఖ సహాయకులు అడ్డుకున్నారు. దాంతో ఆగ్రహింవహిన మట్టి మాఫియా అక్కడ పనిచేసేందుకు వినియోగిస్తున్న యంత్ర తో దాడి చేశారు అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రెవెన్యూ సేవకుల పై దాడికి పాల్పడిన దళారి పై ఎస్టీ, ఎస్సి కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు వాయిలాల పోశాలు, బ్రహ్మం, నాగాచారి, ముత్తేష్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏలుకుర్తి దళిత కాలనీలో 3 రోజులుగా కరెంట్ బంద్

• కాంగ్రెస్ హయాంలోనే దళితులకు ఉచిత విద్యుత్ : ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఏలుకుర్తి గ్రామంలో దళిత కాలనీలో గత 3రోజులుగా కరెంటు బంద్ చేయడంతో ఆదివారం దళిత కాలనీకి చెందిన మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు మీటర్లు లేని వారందరు వెంటనే మీటర్లకు దరఖాస్తు చేసుకోనీ ప్రభుత్వం అందించే 101 యూనిట్ వరకు వాడుకునేందుకు ఉచితంగా రాయితీ అందిస్తుందని దానిని వినియోగించుకోవాలని అంటున్నారు. తరచు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని విద్యుత్ అధికారులు హెచ్చరిస్తున్న విషయం తెలిసినదే. కాంగ్రెస్ హయాంలోనే దళిత కాలనీలల్లో ఉచిత కరెంటు అందించిందని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే దళిత కాలనీ వాసుల పై విజిలెన్స్ దాడులు చేస్తూ, విద్యుత్ నిలిపేస్తున్నారని ఎంపీపీ సౌజన్య మండిపడ్డారు.



ఆదివారం మహిళలు, యువకులతో కలిసి సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దళితుల పై కేసులు నమోదు చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దళిత కాలనీలో విద్యుత్‌ను పునరుద్ధరించకుంటే జాతీయ రహదారిపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు ప్రతి విషయంలో అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజలు తిరుగుబాటు చేసి బీర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ తో పాటు విద్య, వైద్య, రైతందానికి పెద్దపీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

• మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్

నవతెలంగాణ-టేకుమట్ల



భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు మాపై, మా నాయకుడైన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై అస త్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని మానుకోవాలని మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పద్ధతులు మరిచి వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రోత్సహిస్తున్న గండ్ర సత్యనారాయణ రావు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. మేము కాలనీవాసులకు అన్యాయం చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం చట్టం ప్రకారం కొనుక్కున్న భూమిని మాపై గిట్టని కొందరు వ్యక్తులు వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపీపీని మహిళను అని చూడకుండా తనకు ఇబ్బంది కలిగేలా వాట్సాప్ స్టేటస్ పెట్టడం ఏంటని ప్ర శ్నించారు. ప్రజా అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా ?

• యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్

నవతెలంగాణ-టేకుమట్ల



ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు ప్రాణాలు తీస్తారా అని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నడి రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పై అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ దంపతులు బందెల స్నేహలతనరేష్ దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడడం దారుణం అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకుపోవడం తప్పా అని ప్రశ్నించారు. పథకం ప్రకారమే సతీష్ పై దాడి జరిగినట్లు భావిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఘటనకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై తక్షణమే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, మండల నాయకులు మోతే రాజమౌళి, ఆడెపు సంపత్, దాసారపు సదానందం, పొన్నం సాంబయ్య, శాస్త్రాల కిరణ్, మాడుగుల వీరయ్య, మామిడి చేరాలు, అల్లం ఓదెలు,పెరుమండ్ల రాజు. రెడ్డి రాజుల రాజు, క్రాంతి,ప్రభాకర్, మహేష్,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు : కాంగ్రెస్

మల్హర్‌రావు : ప్రజల పక్షాన మాట్లాడితే అధికారపార్టీ నాయకులు పోలీసుతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం సరికాదని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య దంపతులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌పై జరిగిన దాడి బాధాకరమన్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న నాయకుడు కోటగిరి సతీష్‌గౌడ్‌పై ఆధికార పార్టీ నాయకులు, కావాలని పోలీస్ స్టేషన్‌కి రమ్మని స్టేషన్ ఆధ్వర్యంలో దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. కాంగ్రెస్ నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం దారుణమన్నారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు.

హత్య రాజకీయాలు మానుకోవాలి : నరసయ్య

రేగొండ : హత్య రాజకీయాలు మానుకోవాలని రేగొండ కాంగ్రెస్ పార్టీ రేగొండ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండా శ్రీకాంత్‌ను బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ బడిదల స్నేహలత భర్త నరేష్ వారి అనుచరులు కలిసి దాడి చేసి హత్యాయత్నం చేసి హత్య రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి హత్య రాజకీయాలు మానుకోకుంటే లేదంటే ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని అన్నారు. ఘటనా కారకులపై హత్యా నేరం కేసు పెట్టి శిక్షించాలన్నారు. జిల్లా నాయకులు గుటోజీ కిష్టయ్య, కొలెపాక సాంబయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగపూర్ మొగిలి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్ మండల ఉపాధ్యక్షులు కౌడగాని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు చంద్రమౌళి రంగయ్య పాల్గొన్నారు.

కాటాపూర్‌ను మండలంగా ప్రకటించాలి

• తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్‌రావు

నవతెలంగాణ- తాడ్వాయి



కాటాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం కాటాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాటాపూర్ గ్రామానికి గంగారం, కాటాపూర్, దామర్వాయి, పంబాపూర్, నర్సాపూర్(పిఏ) అంకంపల్లి, బీరెల్లీ, రంగాపూర్ 8 గ్రామ పంచాయతీల తో పాటు ఇంకా పది గల అమ్లెట్ గ్రామాలు ఉన్నాయని, సరిహద్దు మండలాల నుంచి కొన్ని గ్రామాలను తీసుకొని కాటాపూర్ గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని పేర్కొన్నారు. కాటాపూర్‌కు అన్ని సౌకర్యాలతో పాటు, మండలానికి ఉండవలసిన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ గ్రామ పంచాయతీల నుండి తాడ్వాయి మండలానికి వెళ్లడానికి ప్రజలు, రైతులు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇన్చార్జి మంత్రి పరిశీలించి, కాటాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరారు. కాటాపూర్ను మండలం గా ప్రకటించకపోతే అంచలంచలుగా ఉద్యమం ఉధతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు ఎల్లబోయిన ఆది నారాయణ, నాలి మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కులు మంజూరు

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వడగళ్ల వర్షాలకు మిర్చి, మొక్కజొన్న పంటలు నష్టపోగా ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెక్కులు మంజూరు అయ్యాయి. 171 మందికి మిర్చి పంట నష్టపరిహారం చెక్కులు మంజూరయ్యాయి. శాయంపేటలో 22మంది రైతులకు, పత్తిపాకలో 7, హుస్సేన్‌పల్లిలో 12, గట్ల కానిపర్తిలో 108, తహరాపూర్‌లో 10మంది రైతులకు నష్టపరిహారం చెక్కులు మంజూరయ్యాయి. 151 మందికి మక్కజొన్న పంట నష్టపరిహారం చెక్కులు మంజూరు కాగా కొత్తగట్టు సింగారంలో 64మంది రైతులకు, తహరాపూర్‌లో 7, గట్లకానిపర్తిలో 11, శాయంపేటలో 66, పత్తిపాకలో 2, పెద్ద కొడపాకలో ఒక్కరికి పంట నష్టపరిహారం చెక్కులు మంజూరు అయినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. నేడు(సోమవారం) మండల కేంద్రంలోని రైతు వేదికలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చెక్కులను అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కంటే ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో రైతులు మక్కలను పండించినట్లు తెలిపారు.రైతులు గతంలో మక్కలను అమ్ముకోవడానికి జమ్మికుంట, వరంగల్‌కు వెళ్ళేవారని నేడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వమే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తేమ శాతం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు,సర్పంచ్ లు రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ధర్మారావు, శ్రీనివాస్,నాయకులు వెంకట్ రెడ్డి, బక్కిరెడ్డి, పిఏసీఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రామప్పలో భక్తుల సందడి

నవతెలంగాణ-వెంకటాపూర్

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్రంలోని నలుమూల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో రామప్ప దేవాలయంలో సందడి నెలకొంది. అదేవిధంగా స్విట్జర్లాండ్'స చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు మరియు నర్సంపేట ఆర్డిఓ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ పూజారి ఉమా శంకర్ హరీష్ శర్మ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. విదేశీయులతో ఆలయానికి వచ్చిన భక్తులు సెల్ఫీ కెమెరాలతో ఫోటోలు దిగి మంత్ర ముగ్దులయ్యారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను తిలకించి ఆనందించారు.



ఘనంగా రాపోలు వీరమోహన్ జన్మదినం

నవతెలంగాణ-చిట్యాల

జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పద్మశాలి మండల అధ్యక్షుడు, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కట్కూరి నరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర చేనేత పద్మశాలీల ఐక్యత కొరకు ఆయన చేస్తున్న కషిని అభినందిస్తూ కొనియాడారు. శ్రీ మార్కండేయుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు సామల ధనంజయ.కొక్కుల రాములు. సామల కష్ణస్వామి. చింతకింది దశరథం. ఈగ మార్కండేయ. క్యాతం రాజు. నాగుల శ్రీనివాస్ చింతల మహేందర్. కట్కూరి రాజు.తదితరులు పాల్గొన్నారు.



గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

ప్రతి ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ అన్నారు. వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్ అధ్యక్షులు సోమా శ్రీధర్ అధ్యక్షతన వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అనస్తేసియ బ్రాంచ్ సంయుక్తంగా గుండె పునరుజీవనంపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మధ్యకాలం లో గుండె పోటు మరణాలు పెరిగిన నేపథ్యం లో ప్రతి ఒక్కరికి అవగాహనా అవసరం అన్నారు. వాసవి క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ రవ్వా గీత మాట్లాడుతూ ఆపద సమయం లో సీపీఆర్‌పై అవగాహన ఉంటే ప్రాణాన్ని కాపాడగలిగిన వారు అవుతారన్నారు. నెహ్రూ యువజన కేంద్ర ఆఫీసర్ అన్వేష మాట్లాడుతూ.. సీపీఆర్‌పై అవగహన ఉంటె కుటుంబానికి భరోసా ఉంటుంది అన్నారు. అనంతరం సర్టిఫికేట్‌లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ ఎస్ అనిల్ కుమార్, సిబ్బంది సలీమ్ పాషా, ఇమిలియా, సంగాల శ్రీను, పల్లవి, డాక్టర్ మురళి, క్లబ్ కార్యదర్శి డాక్టర్ నరేష్, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా...


• కార్పొరేటర్ లావుడియా రవి నాయక్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని 02 వ డివిజన్ రెడ్డి పురంలోని విజయ లక్ష్మి కాలనీ రోడ్డు నెంబర్ 02 కు సంబంధించిన కాలనీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. కాలనీ అధ్యక్షులుగా గొట్టె ముక్కుల మధుకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా సర్జన సురేష్, కోశాధికారిగా భోగం నరేందర్‌ను ఎన్నుకున్నారు. స్థానిక బీజేపీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ హాజరై కాలనీ నూతన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లానని అభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చిన తన దష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కాలనీ నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీ భివద్ధికి కషి చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మేయర్, మున్సిపల్ కమీషనర్, అధికారుల దష్టికి సమస్యలు తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు పసుల వెంకటస్వామి,సంయుక్త కార్యదర్శి గంగినేని సతీష్ , సిద్దోజు రాకేష్, గౌరవ సభ్యులు పసుల సంజీవ్, పోతుల రఘు, అనిల్, మోటపోతుల సురేష్, ఇంచార్జ్ క్రాంతి కుమార్, కాలనీ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపిక





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉమ్మడి మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన అన్నెపు కుమార్, చంద్రు తండా గ్రామానికి చెందిన అఖిల షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగినటువంటి షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి 28వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగబోయే జాతీయ స్థాయిలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. తమ ఎంపికకు సహకరించిన జిల్లా ఛైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, రజాక్, భూక్య సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురి క్రీడాకారులను పలువురు ప్రశంసించారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అధికారులు వినతులను స్వీకరించేవారు. ప్రజావాణి రద్దు చేయడం వరుసగా ఇది మూడోసారి. వడగళ్ల వర్షాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం, ధాన్యం, మొక్కల కొనుగోలులో అధికారులు వివిధ మండలాలకు ప్రత్యేక అధికారుల నియమించి ఉండడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శివలింగయ్య పేర్కొన్నారు.

విధేయులకు దక్కిన అవకాశం





నవతెలంగాణ-రఘునాథపల్లి

బీఆర్ఎస్‌లో కష్టపడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని, పార్టీలో విధేయులుగా పనిచేసిన వారికి మంచి భవిష్యత్ ఉందని, రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉంటూ ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని ఎమ్మెల్యే రాజయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం హన్మకొండలోని రాజయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రఘునాథపల్లి మండలానికి చెందిన ఉద్యమకారుడు మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా పదవి బాధ్యతలను అప్పగించారు. అలాగే నిడుగొండ గ్రామానికి చెందిన తిప్పారపు రమ్య బాబురావుకు మండల కోఆర్డినేటర్‌గా నియమించారు. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి కార్యకర్తలు గ్రామస్థాయిలో సైనికులుగా పని చేయాలన్నారు.

పుస్తె మట్టెలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-జఫర్‌గఢ్

హెూప్ ఫర్‌లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ హిమజా రెడ్డి పేదింటి ఆడబిడ్డ ఆర్థిక సాయం అందజేశారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో కూనూర్ గ్రామానికి చెందిన సింగారపు శ్రీజ వివాహానికి పుస్తె మెట్టెలకు హిమజ రెడ్డి 10116/ ఆర్థిక సహాయాన్ని అందించారు. శ్రీజ తండ్రి శ్రీనివాస్ ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా... తల్లి నిర్మల గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయింది. దీంతో శ్రీజను వారి అమ్మమ్మ తాతయ్యలు పోషిస్తున్నారు. ఈ విషయాన్ని కూనూరు గ్రామానికి చెందిన పల్లె రాజిరెడ్డి ద్వారా ఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించిన హిమజ రెడ్డి శ్రీజ వివాహానికి పుస్తే మట్టేలను అందించడానికి ముందుకు వచ్చారు. హిమజ రెడ్డి శ్రీజకు గతంలో ఫౌండేషన్ నుండి చదువుకోడానికి అవసరమైనటువంటి బుక్స్ ఇతర సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె రాజిరెడ్డి, గాదెపాక భాస్కర్, చల్ల కుమారస్వామి, సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలి

సీపీఐఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఇటీవల వడగళ్ల వానలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు.ఆదివారంస్థానిక మండల కేంద్రంలో సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భవనములో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇస్తానన్న ప్రభుత్వం నెలరోజులు అయినప్పటికీ ఇంతవరకు ఎటువంటి సహాయం అందించకపోవడం శోచనీయం అన్నారు. అదే విధంగావర్షాలకు కల్లాల వద్ద తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పదేపదే ప్రకటనలు చేసిన నుతడిసిన ధాన్యం కొనుగోలు చేయకపోగా తడి, తాలు పేరుతో అదనంగా ఖిలాలు తూకం వేస్తున్నారని అన్నారు.అయినప్పటికీ మిల్లుల వద్ద లారీలు పోయేసరికి మిల్లు యాజమానులు లారీ ఒక్కంటికి ఐదు నుంచి పది క్వింటాళ్ల కోత విధిస్తున్న పరిస్థితి నెలకొంటుంది. తడిసి మొలకెత్తిన ధాన్యం ఏ ఒక్క గ్రామంలో కూడా ఒక్క కింటోలు ధాన్యం కొన్న పరిస్థితిలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం తేమ శాతం నిబంధన లేకుండా రైతుల వద్ద ఉన్న పూర్తి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సోమసత్యం, సోమ అశోక్ బాబు, ముసుగు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సౌలభ్యం కోసమే కొనుగోలు కేంద్రాలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

రైతుల సౌలభ్యం కోసమే కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం చిన్నవంగర, బంగారు చెలిమి తండా, లొట్లబండ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. నిన్న రాత్రి అకాల వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని, రైతాంగం అభ్యున్నతి కోసం అనేక పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మండలంలోని రైతులు పండించిన ధాన్యాన్ని జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఇండస్ట్రీస్‌కు పంపిస్తున్నారు. సుదూర ప్రాంతం కావడంతో ధాన్యం రాకపోకలకు సంబంధించి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గమనించిన ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి ఫోన్‌లో జిల్లా కలెక్టర్ శశాంకతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దీంతో మంత్రి ఆదేశాలతో చిన్నవంగరలోని లక్ష్మివాసవి రైస్ మిల్లులోనే ధాన్యం తీసుకోవాలన్నారు. నేటి నుండి చిన్నవంగర మిల్లులోనే ధాన్యం తీసుకోనున్నట్లు తెలిపారు. కొనుగోలులో కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లర్లకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి సభ్యుడు కొండపల్లి విజయపాల్ రెడ్డి, ధరావత్ దేవేందర్, జాటోత్ ఫుల్ సింగ్, జలగం శేఖర్, అంగోత్ రవి, జాటోత్ శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ధరావత్ బాలు, ఉపసర్పంచ్ ధరావత్ శంకర్, యూత్ నాయకులు ధరావత్ ఎల్మా, ధరావత్ నవీన్, ధరావత్ లక్ష్మణ్, ఐకేపీ అధ్యక్షురాలు ధరావత్ విజయ, సీఏ సంధ్య, సెంటర్ ఇన్చార్జీలు జాటోత్ యాకు, జాటోత్ సాయి, జాటోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు తల్లి కీర్తిశేషులు తక్కళ్లపల్లి ఆగమ్మ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆగమ్మ భౌతికాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రవీందర్ రావుని ఓదార్చి మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గనాయకులు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య పిలుపు నిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో కొరవి మండలం రాజోలు గ్రామంలోఆదివారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నాలం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించి సమస్యలు పరిష్కరించుకోవాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, కురవి మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, షేక్ మలుసరు, పిట్టల వెంకన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బురుగుల లక్ష్మణ్, రాయల మనోహర్, గొల్లపల్లి కృష్ణ, మాలోత్ కిషన్ నాయక్, గొల్లపల్లి బిక్షపతి, ప్రజానాట్యమండలి, కొమ్ము శ్రీను, నల్ల వెంకన్న పాల్గొన్నారు.

బలపాలలో ఘనంగా మేడే...

సీపీఎం ఆధ్వర్యంలో కొరవి మండలం మలపాల గ్రామంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో పిట్టల వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కురవి మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, పిట్టల వెంకన్న,నల్లపు సుధాకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బురుగుల లక్ష్మణ్, బలపాల మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య, మాలోత్ కిషన్ నాయక్, గోపి, పిట్టల మోహన్ రావు, పిట్టల సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలపై ఆసక్తి కలిగే దిశగా సమ్మర్ క్యాంపులు

నవతెలంగాణ-వరంగల్

ప్రస్తుతం పిల్లలు సమయం దొరికిందంటే సెల్ ఫోన్‌లో ఆటలలో నిమగ్నమవుతుంటారు. ఎక్కువగా పిల్లలు ఫ్రీ ఫైర్,పబ్జి, లుడో ఆడుతూ అదేవిధంగా ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్‌లో చూస్తూ కొంతమంది ఉంటే మరి కొంతమంది షార్ట్ వీడియోస్ చేస్తూ మానసికంగా ఒత్తిళ్లకు గురై అనా రోగ్య బారిన పిల్లలు లేకపోలేదు. గతంలో కొన్ని దశా బ్దాల క్రితం వేసవికాలంలో చిర్రగోని తొక్కుడు బిల్ల, వంటి పలు రకాల క్రీడలు ఉండేవి కానీ నేటి పరిస్థి తుల్లో అలాంటి ఆటలు ఆడేవారు చాలా తక్కువ అందువల్ల సెల్‌ఫోన్‌తో ఎక్కువ సమయం గడిపేవారు వివిధ అనారోగ్యానికి గురవుతున్నారని సమాచారం. అందువల్ల నేటి పరిస్థితుల్లో పిల్లలు ఆటలపై మక్కువ పెంచే దిశగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమీపంలోని ఇండోర్ స్టేడియంలో నైపుణ్యం గల కోచ్‌లతో ప్రతిరోజు ఉదయం 6 నుండి 9 గంటల వరకు అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు పిల్లలకు ఉచితంగా షటిల్, జూడో, చెస్, క్యారం, టెన్నిస్, యోగ వంటి క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు మెలకువలను నేర్పుతున్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌లో మేయర్ గుండు సుధారాణి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పిల్లలకు గుడ్లు, అరటిపండ్లు, బిస్కెట్లు వంటి అల్పాహారం ఇస్తూ ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించడం గమనర్హం. వేసవి కాలంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలకు హనుమకొండ లేబర్‌కాలనీ రంగసాయిపేట నుండి సుమారుగా 200 మంది పిల్లలతో ఇండోర్ స్టేడియం కళకళలాడుతుంది. పిల్లలు ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటలు ఆడుతూ శారీరకంగా మానసికంగా పురోగతి సాధిస్తున్నామని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



తొర్రూరు: 18 సంవత్సరాలలోపు బాల, బాలికలకు తొర్రూరు యతిరేజరావు పార్క్‌లో వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కరాటే, అథ్లెటిక్స్ క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఈనెల 8 నుండి 31 వరకు ఏర్పాటు చేసినట్లు శిబిరం ఇన్చార్జ్ బిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక యతిరాజారావు స్మారక చిల్డ్రన్స్‌పార్క్ ఆవరణలో ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు సాయంత్రం 4:30 నుండి 6 వరకు ఆయా ఆటల్లో ఉచితంగా అనుభవజ్ఞులు అర్హులైన వ్యాయామ ఉపాధ్యాయులతో నెల రోజుల పాటు వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు శిబిరంలో ఆట దుస్తులు, కలెక్టర్ జారీచేసే సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్, ఆట వస్తువులు ఉదయం, సాయంత్రంస్నాక్స్,ఎగ్స్, పండ్లు అందించడం జరుగుతుందన్నారు.ఈ ఉచిత శిక్షణకు మీ పిల్లలను పంపగలరని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లువార్డ్ కౌన్సిలర్లకు, తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు క్యాంపు ఇన్చార్జ్ పి.బిక్షపతి 9948213518 నెంబర్లు సంప్ర దించాలని కోరారు.

షటిల్ క్రీడా అంటే చాలా ఇష్టం : మనస్విని, హనుమకొండ



చిన్నప్పటినుండి ఆటలంటే మా ఇష్టం అందులోనచ్చిన ఆట షటిల్, తల్లిదండ్రుల ప్రోత్సా హంతో షటిల్ క్రీడను ఎంచుకున్న, ఈ క్రీడలో మెలకువలు నేర్చుకోవడానికి వస్తున్నాను. ఇక్కడ కోచ్‌లు మంచి మెలకువలు నేర్పుతున్నారు.

ఆసక్తిని పెంపొందించుటకు సమ్మర్ క్యాంపులు జుబేర్, లేబర్ కాలనీ, వరంగల్



క్రీడల్లో ఆసక్తిని పెంపొందించుకునేందుకు సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇండోర్ స్టేడియంలో సిబ్బంది పర్యవేక్షణ చాలా బాగా ఉంది. సమ్మర్ క్యాంపు పురస్కరించుకొని అన్ని వసతులు ఏర్పాటుచేస్తున్నారు. విశాలమైన ఇండోర్ స్టేడియం ఉండడంతో పాటు అహ్లాదకరమైన వాతావరణం ఉన్నది.

కౌలు రైతుకు సాయం ఏది..?

పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వాలు, పాలకులు మారిన స్వరాష్ట్రంలో కౌలు రైతులను పట్టించుకునే ప్రభుత్వాలు లేవని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్వరాష్ట్రంలో కౌలు రైతులను పట్టించుకునే పాలకులు లేరని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే రైతుబంధు,బీమా, రుణమాఫీ పంట రుణాలు కేవలం భూమి ఉన్న రైతుల కోసమేనా అని ప్రశ్నిస్తున్నారు. తమకు భూములు లేకున్నా భూస్వాముల భూములు కౌలుకు తీసుకొని పంటలు పండుకున్న కౌలు చెల్లిస్తూ అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మని పేర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వంట నష్టాలు జరిగి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. పంట నష్టాలు జరిగినప్పుడు కౌలు రైతులను కూడా ప్రభుత్వాలు పట్టించుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

పంట చేతికి రాకపోయినా కౌలు చెల్లించాల్సిందే : వీరమల్ల మల్లయ్య, రైతు, చెన్నారావుపేట

ఏళ్లుగా రైతుల భూములు కౌలుకు తీసుకొని మిరప, మొక్కజొన్న ,వరి పంటలు పండిస్తున్నాం గత రెండేళ్లుగా అకాల వర్షాల కారణంగా పంటలు వడగళ్ల వాన కారణంగా నేలపాలైంది. దీంతో పంట తీవ్ర నష్టం వాటిల్లింది. పంట చేతికి రాకపోయినా కౌలు మాత్రం తప్పనిసరిగా చెల్లించాలి. అకాల వర్షం కారణంగా పెట్టుబడులు కూడా రావని, పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతుల్ని రికార్డుల్లో ఎక్కించడం లేదని అన్నారు. గతంలో ప్రభుత్వాలు కౌలు రైతుకు ఏనాడు సాయం చేసింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారైనా ప్రభుత్వాలు కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



తెల్లదొరలకు గుబులు పుట్టించిన మన్యం వీరుడు అల్లూరి





నవతెలంగాణ-కొత్తగూడ

రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలనే లక్ష్యంతో మన్యంలో ఆదివాసి ప్రజలను సమీకరించి సాయుల తిరుగుబాటు చేసి తెల్లదొరలకు గుబులు పుట్టించిన విప్లవ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడం పాక శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, పివైఎల్ మండల అధ్యక్షులు కల్తి వెంకన్నలు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు, పివైఎల్ మండల కార్యవర్గాల ఆధ్వర్యంలో పాలడుగు కృష్ణ స్మారక భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అల్లూరి చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ పోవాలని అందరికీ స్వేచ్ఛ స్వతంత్రాలు ఉండాలని అల్లూరి ఆశించినా నేటి భారత దళారి పాలకవర్గాలు అనేక సామ్రాజ్యవాద దేశాలకు వనరులను దోచిపెట్టేందుకు అనుకూల చట్టాలను విధానపరంగా ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేయడం వలన నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందని, యువతను పెడదారిన పట్టిస్తూ దేశంలో మత్తు పదార్థాలు మద్యం విచ్చలవిడిగా విస్తృత పరుస్తు యువతను చెడగొడుతున్నారని ఆరోపించారు. విద్యా కార్పొరేటీకరణ, నిరుద్యోగం, ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ, బ్రాహ్మణీయ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు వంశీ, సు ధాకర్, రాఖి, ఏఐకెఎమ్ఎస్ నాయకులు యాదగిరి యుగంధర్, గట్టి వెంకన్న, జా మ్లా, గుజ్జు దేవేందర్, మద్దెల సమ్మయ్య, ఇప్పా నాయకులు రాజమల్లు, వెంకీ, కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : బ్రిటిష్ సరళ గుండెలోకి దూసుకెళ్లిన విప్లవబాణం స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజుని భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూద్యాల శక్తి అని ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని పివైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి. సక్రు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాల్య తండా గ్రామంలో అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు వారసత్వంలో దేశ ప్రజలందరూ పోరాడాలని, నేడు దేశంలో అటవీ సంరక్షణ నియమాల పేరుతో అడవి సంపదను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టె కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, మోడీ ఆదివాసులకు గిరిజనులను పేదలను అడవుల నుండి వెళ్ళగొట్టే దుర్మార్గమైన చట్టాలను చేస్తున్నారన్నారు. గిరిజనులకు ఆదివాసులకు దళితులకు గిరిజనేతర పేదలకు జరుగుతున్న అన్యాయాలపై అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ సుధాకర్ నాయక్, పడిగ సురేష్, పివైఎల్ మండల అధ్యక్షులు జి.రమేష్, మండల కార్యదర్శి తోకల వెంకన్న, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జి.శ్రీను, సుమన్, రామచంద్రపురం మురళి,దిడ్డి లింగయ్య, నర్సింగ్, వెంకట్ రామ్, పెంట్యా తదితరులు పాల్గొన్నారు.

స్తంభం కూలి విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

స్తంభం కూలి విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బోజేర్వు గ్రామ పంచాయతీలో కాసాని మల్లయ్య నీలమ్మకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో ఆదివారం సాయంత్రం మృతి చెందింది. బోజేర్వు ఊరు శివారులో స్మశాన వాటిక దగ్గరలో ఈదురు గాలితో స్తంభం కూలడంతో 11కె కరెంటు తీగలు తెగిపడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు రోధిస్తూ వేడుకుంటున్నారు.




జిల్లా స్థాయిలో గోపా గుర్తింపుకు కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

జిల్లా స్థాయిలో గోపా గుర్తింపు కోసం కృషి చేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు డా.బైరి నారాయణ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ సమీపంలో గోపా మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నాయకుడు జక్క మధు అధ్యక్షతన జరిగిన ముఖ్యఅతిథిగా గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బైరి లక్ష్మి నారాయణ గౌడ్ పాల్గొని మాట్లాడారు. జిల్లా స్థాయిలో గోపాకు గుర్తింపు తీసుక వచ్చేందుకు తగిన కృషి చేయాలని కోరారు. గౌడ్ కుటుంబాల కోసం పని చేస్తూ వారి జీవనోపాధి కోసం తగిన సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. మండల కమిటీ ఏర్పాటు చేసుకొని మండలంలో గౌడ్‌ల అభ్యున్నతి కోసం పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సభ్యత్వ నమోదు కమిటీ ఇంచార్జి గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్, జిల్లా నాయకులు జక్క మధు గౌడ్, గునిగంటి సాంబయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్,పర్వతగిరి ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ గౌడ్,నాయకులు వీరాస్వామి గౌడ్, కుమార్ గౌడ్, చింతల శ్రీనివాస్ గౌడ్,బూర శ్యామ్ గౌడ్, బాల్యా వెంకట్రజంగౌడ్, నర్సింగంగౌడ్, గుండ్రపల్లి విష్ణుగౌడ్‌లతో పాటు పలువురుగౌడ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగు కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.


జీవో నెంబర్ 51ని సవరించాలి : టీజీకేఎస్‌యూ



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అన్యాయం చేసే జీవో 51ను ప్రభుత్వం వెంటనే సవరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ సిబ్బంది యూనియన్ మండల అధ్యక్షుడు కాసాని అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలో జీపీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ పేరుతో కారోబార్ బిల్ కలెక్టర్లతో చీపురు పట్టించడం దారుణమన్నారు. జీపీ సిబ్బందికి ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ప్రకటించిన విధంగా రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణ, ప్రమాదాల్లో మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుమన్, కార్యదర్శి దేవా, కోశాధికారి కళ్యాణ్, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు దేవేందర్, కుమారస్వామి, చిలుక పవన్, ప్రమీల, వెంకటమ్మ, యాకయ్య, ఎల్లమ్మ, రాజు, మైసయ్య, సత్తయ్య, శ్రీకాంత్, యాకలక్ష్మి శ్రీలత, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ తెలంగాణ భరోసా సభకు తరలిన శ్రేణులు



నవతెలంగాణ-తొర్రూరు

బహుజన రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ మండల కన్వీనర్ ఈదునూరి ప్రసాద్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగే బీఎస్పీ తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ మండల కన్వీనర్ ఈదునూరి ప్రసాద్ ఆధ్వర్యంలో తొర్రూరు మండల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు దొరల గడిల పాలన నుండి విముక్తి కల్పించేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయంలో సమానత్వం కోసం కృషి చేస్తుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు బీఎస్పీతోనే న్యాయం జరుగుతుందని, బీఎస్పీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల నాయకులు రాజేశ్వరి, సంపత్, ఐలయ్య, వెంకటాద్రి, దామోధర్, శ్రీకాంత్, రహీమ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగర : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ భరోసా బహిరంగ సభకు మండలం నుండి బీఎస్పీ నాయకులు తరలివెళ్లారు. బహుజన ధర్మం పాటిద్దాం.. బహుజన రాజ్యం సాధిద్దాం అనే నినాదంతో నిర్వహించిన సభకు బీఎస్పీ అధినేత్రి మాయావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఎస్పీని ప్రజలు ఆదరించాలన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో జనగాం జిల్లా మాజీ అధ్యక్షుడు యాసారపు ప్రవీణ్, పట్టణ కన్వీనర్ చిలుక మల్లేష్, పాలకుర్తి నియోజకవర్గ కోశాధికారి రాంపాక అనిల్, యాసారపు సతీష్, యాసారపు రమేష్, శ్యాం, శ్రీను, రాజు, బాలాజీ ఉన్నారు.

బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కండరాల క్షీణిత వ్యాధితో బాధపడుతున్న బాలుడి వైద్యానికి ఆదివారం సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అబ్బనికుంట ప్రాంతానికి చెందిన గడప శ్రీకర్ అనే బాలుడు కండరాల క్షణిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 16,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, సహాయ కార్యదర్శి రోగుల లక్ష్మి జగన్, కమిటీ సభ్యులు సందీప్, నాగరాజు, రాజేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత దారుణ హత్య




నవతెలంగాణ-సంగెం

మండలంలో వివాహితను దారుణ హత్య చేసి రోడ్డు పక్కన పడేసిన విషయం చుట్టుపక్కల పల్లెల్లో ప్రజలను భయభ్రాంతులకు గురయ్యేలా చేసింది. ముఖంపై గుర్తు పట్టకుండా బలమైన గాయాలతో మృతదేహం ఉండడం అందరినీ భయానకానికి గురి చేసే సంఘటన వెలుగులోకి వచ్చింది. శనివారం రాత్రి గుర్తుతెలియని ఆగంతకులు 40 నుండి 45 సంవత్సరాల వయసు గల వివాహితను దారుణ హత్య చేసి వంజరపల్లి పల్లార్గూడ రోడ్డు మార్గాన పడేసి వెళ్లారు. ఇది ఎవరు చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది తెలిసిన వ్యక్తులు చేశారా..? లేక తెలియని ఆగంతకులు చేశారా..? అనేది అంతుపట్టని విషయంగా పోలీసులకు సవాలుగా మారింది.

వివరాల్లోకి వెళితే వంజరపల్లి గ్రామ సమీపంలో రోడ్డు పక్కన వివాహితను హత్య చేసి ముఖాన్ని గుర్తు పట్టకుండా చిద్రం చేసి పడేసి వెళ్లారు. ఆదివారం ఉదయమే తన బర్లను తోలుకొని వెళ్లే కౌడగాని శంకర్‌రావు మృతదేహాన్ని చూసి సర్పంచ్ పెంతల స్రవంతి అనిలకు తెలియజేయగా వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు జాగిలాలతో ఆధారాలను సేకరించడం కోసం ప్రయత్నం చేశారు. ప్రాథమికంగా జగ్గు నాయక్ తండాకు చెందిన జరుపుల శౌరిగా గుర్తించారు. సంఘటనా స్థలానికి ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, మామునూరు ఏసిపి కపాకర్, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్సై భరత్ చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. పెంతల అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.





బాల్యమిత్రుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 2000-01 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పర్వతగిరి గ్రామ నివాసి గ్యారే కమలాకర్ అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స తీసుకుంటుండగా, అతడిని పరామర్శించి, తమ వంతు సహాయంగా ఆదివారం ఆయన బాల్య మిత్రులు 27 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా మేము వుంటామని ధైర్యం నింపారు. అలాగే తొందరగా కోలుకోవాలని మంచి చికిత్స తీసుకోవాలని 2000-01 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు కమలాకర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు మారోజు రవి, అనిల్, కన్నె వీరేందర్, నీరటి వీరన్న, ఈరెల్లి రమేష్, శంకర్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : విజయ సారథి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో తడిసిన మొక్క జొన్న, పండ్ల తోటలను సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరికీ మక్కజొన్న, మామిడి తోటలకు, పుచ్చ తోటలకు, కూరగాయలకు ఎకరానికి 20వేల నష్టపరిహారం ఇవ్వాలని, వరి పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ రైతులు గుండెల కొమురయ్య, చొప్పరి వెంకటయ్య, బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు నిలిచినా...
అధికారులకు పట్టింపు లేదా..? : సీపీఎం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ధాన్యం కొనుగోలు మూడు రోజులుగా నిలిచినా సంభదిత అధికారులకు పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఇప్పగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలుపై స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలోని ఇప్పగూడెం, ఇతర కొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయిందని, రైతులను ఔటన్ పేరుతోఇబ్బందులు పెడుతున్నారని, సదరు మిల్లర్లపై అధికారులు, చర్యలు గైకొనడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గత మూడు రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిలిచిపోతే అధికారులకు పట్టింపేలేదన్నారు. ఈ విషయమై రైతులు అధికారుల, ఐకేపి నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. రెండు లారీలలో ధాన్యం వెళ్లిన ఔటన్ లేదనే సాకుతో మిల్లర్లు దించుకోవడంలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేస్తుంటే అధికారులు ఈ రీతిగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు.యాసంగి వరిపంటలకు రోగాలు వచ్చి కొంతమేర నాణ్యత కోల్పోతే ఔటన్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈరీతిగా ధాన్యం రోజులకొద్దీ కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోతే ఎలాని ప్రశ్నించారు. ఇప్పటికైనా కలెక్టర్, అధికార యంత్రాంగం పరిశీలించి త్వరితగతిన కొనుగోళ్లను ప్రారంభించాలని, లేనిపక్షంలో రైతులను ఏకంచేసి పెద్దయెత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పసునూరి మల్లారెడ్డి, రొడ్డ రాజయ్య, వంగపండ్ల సోమయ్య, తోడెంగల ఐలయ్య, కంసాని మల్లారెడ్డి, కాసు నాగరాజు, లింగనబోయిన కుమార్, పిట్టల నాగేష్, మునిగెల సోమేశ్వర్, గొర్ల కొమురయ్య, మంద రాజు, మల్లయ్య, కంసాని మధు, బోయిని యా, జిట్టబోయిన గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

లారీల కొరతతో రైతుల ఆందోళనలు

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులు ఆరుగాలంకరించి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి కాంటాలు పెడితే లారీలు రాక రైతులు ఆందోళనలో చెబుతున్నారని తక్షణమే అధికారులు లారీల సప్లైని చేయించాలని రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు పెరుమాండ్ల బాబు గౌడ్ ప్రభుత్వంపై ఆగ్ర వ్యక్తం చేశారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తీసుకువచ్చి అమ్ముకుందామనే సమయంలో ఆకాల వర్షాలకు రైతాంగం అతలాకుతలం అవుతుందని, ఆసమయంలో ప్రభుత్వం యంత్రాంగం స్పందించి ఎప్పుడు ఆసెంటర్ల నిర్వాహకులు కాంటాలు పెట్టడానికి సమయం దొరికినప్పుడల్లా వెంటనే కాంటాలు పెట్టి లారీలలో సప్లై చేసి రైతుకు ఎంత ధాన్యం ఎన్ని క్వింటాల ధాన్యం అయిందని చిట్టీలు ఇవ్వాలన్నారు. అలా కాకుండా కాంటాలు అయి అక్కడే ఉంటే తడిసి ముద్దాయి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. లారీలా సప్లై లేకనే రైతుల ఒడ్లు పోట్లేవని రైతాంగం ఆరోపిస్తుందని అలాంటి అప్పుడు అధికారులు ప్రభుత్వ స్పందించాలన్నారు. లేనియెడల రైతాంగం ఏకమవి ఆందోళన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో రైతులుపాల్గొన్నారు.

గాలి దుమారానికి విరిగి పడిన చెట్లు



నవతెలంగాణ-గార్ల

ఆదివారం మండలంలో కురిసిన అకాల వర్షం, గాలి దుమారానికి గార్ల-డోర్నకల్ ప్రధాన రోడ్డు మార్గంపై చెట్లు, కొమ్మలు భారీ స్థాయిలో విరిగిపడి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. భారీగా వీచిన గాలి దుమారానికి రోడ్డు పై అడ్డంగా పడిన చెట్లు,కొమ్మలను ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, ఎస్సై బానోత్ వెంకన్న, పోలీసు సిబ్బంది, స్థానిక యువత, ప్రయాణికులతో కలిసి స్వయంగా తొలగించారు. సుమారు కిలో మీటరన్నర మేరకు రోడ్డు పై పడిన భారీ వృక్షాలను ట్రాక్టర్ల సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.రోడ్లపై విరిగిపడిన చెట్ల కొమ్మలను స్థానికుల సహాయంతో తొలగించిన ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బందిని ప్రయాణికులు ప్రశంసించారు.

దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ నాయకురాలు పద్మ



నవతెలంగాణ-పర్వతగిరి

దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ అన్నారు.కర్ణాటకలోని మస్కి నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే బసవన్నగౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరించడం ద్వారా అన్నివర్గాల పాలనలో విసిగి వేసారి పోయారని ప్రచారంలో బాగంగా ఏ ప్రాంతానికి వెళ్లినా అడుగడునా కర్ణాటక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అన్ని రాష్ట్రాల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పద్మ యాదవ్ జోస్యం చెప్పారు.

విద్యుత్ షాక్‌తో వ్యవసాయపు ఎద్దు మృతి



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన బోడకుంట్ల సుధాకర్ వ్యవసాయపు ఎద్దు మేత మేస్తున్న సమయంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ వైర్ తెగి వ్యవసాయ ఎద్దుకు తాకడంతో వ్యవసాయపు ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు దీని విలువ లక్ష పదివేల వరకు ఉంటుందని రైతు బోడకుంట్ల సుధాకర్-సుజాత బోరున విలపించారు. చంద్రుగొండ గ్రామంలో వ్యవసాయ రైతు బోడకుంట్ల సుధాకర్‌కు చెందిన వ్యవసాయ ఎద్దులు మేత మేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ గురై ఒక ఎద్దు మృతి చెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య పరామర్శించారు. అనంతరం సూరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సుధాకర్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కి రాజమ్మ సాంబయ్య, బిఆర్ఎస్ నాయకులు సంగని వీరన్న, శ్రీనివాస్, సుధాకర్, ఎర్ర విజేందర్, బోనగిరి వెంకన్న, మంకాల మాని, సిరిపోతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి







నవతెలంగాణ-పాలకుర్తి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు కాలపరిమితిని పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుచున్న శాంతియుత సమ్మెలో భాగంగా ఆదివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబ సభ్యులు ప్లే కార్డులు చేత భూని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నాయకులు యుగంధర్, మహేష్, రమ్య, శ్రీకాంత్, చంద్రశేఖర్, సతీష్, వెంకటేష్, శిరీష, అనూష, కవిత తదితరులు పాల్గొన్నారు.

గార్ల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరిస్తూ ప్రభుత్వం వెంటనే జీవోను విడుదల చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కిషన్ నాయక్, రామకృష్ణలు ప్రభుత్వాన్ని కోరారు. జేపీఎస్‌ల సమ్మె ఆదివారం 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు వంటావార్పుతో వినూత్నంగా నిరసన తెలిపారు. జేపీఎస్‌లను మూడేళ్ల తర్వాత క్రమబద్దీకరిస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్‌లు క్రాంతి కుమార్, కిరణ్, రమేష్, మంగీలాల్, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేష్, నరసింహారావు, కుమార్, మహేష్, సురేందర్, కిషోర్, రాజేందర్, అనిల్, అభిలాష్ తదితరులు ఉన్నారు.

కొత్తగూడ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టియు ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జేపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఐఎఫ్‌టియు మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగ హక్కు చట్టాల పరంగా వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జేపీఎస్‌ల పక్షాన దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, జిట్టబోయిన రామచంద్రు, గట్టి వెంకన్న, వల్లెపు సాంబరాజు, వంశీ, రాఖి, సాంబయ్య పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం





నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఎల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని తక్షణమే వారి సమస్య పరిష్కరించాలని సిఐటీయూఆధ్వర్యంలో వివోఏలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు మాట్లాడుతూ వివోఏలు సమ్మె ఆదివారం రోజుకి 21వ రోజు చేరిందని నేటి వరకు ఈ సమస్యలు ఎందుకు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు అధికారులు నేటికీ వివోఏల సమస్యల పరిష్కరించక పోవడంతో అంబేద్కర్‌కువినతిపత్రాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్రు యాకయ్య బాలాజీ, రమేష్, నషియత్‌బేగం, ఇందిరా, భాగ్యలక్ష్మి, శ్వేత, హైమావతి, స్వప్న, ఉష,సరిత, రేణుక, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, యాగమా ఉమ, ఉపేందర్, అశోక్, శ్రీను, హైమావతి వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

గార్ల : కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ ఐకేపి వివోఏల సంఘం (సిఐటియు) అధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 21వ రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘిభావం తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి,మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఉమ, వినోద, వివోఏలు అనిత, వీర లక్ష్మి, జీ.లక్ష్మి, అరుణ, కల్పన, మాలతి, సరోజ,వెంకటలక్ష్మి, శ్రీజ, విజయ్ కుమార్, శ్రీను, సరిత పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు







నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో ఆదివారం 2011-13 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అనాటి అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాంబమూర్తి, మదన్‌ప్రసాద్, మొహన్, మహేందర్, రాజు, నాగేష్, కవిత, సతీశ్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 1997-98 10వ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నట్లు పూర్వ విద్యార్థులు జిల్లెల్ల రామ్మూర్తి బొల్లు అశోక్ తాళ్ల ప్రభాకర్, సింగారపు యాకేష్, కుమ్మరికుంట్ల మౌనేందర్, పెరుమాండ్ల నరేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పాఠాలు బోధించిన ఆనాటి గురువులకు శాలువతో ఘనంగా సత్కరించి చిన్నటి గుర్తులను నెమరు వేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు అందరం కలిసి కొంత డబ్బును తలా ఇంత వేసుకొని డయాష్ ఏర్పాటు చేసి పైకప్పు ఏసేందుకు సిద్ధపడి పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు నేడు ఎంఈఓ ఆయన రాము రిటైర్ ఉద్యోగి వీరభద్రాచారి పూర్వ విద్యార్థులు పులి రమేష్, ఆకులరవి, మధుకర్ సోమన్న సమ్మక్క కల్పన పిట్టల ఉపేందర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : స్థానిక మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఎవరెవరు ఏ రంగాలలో ఉన్నారని తెలుపుకున్నారు. అనంతరం గురువులను స్మరించుకుంటూ ఎంతో ఘనంగా శాలువాలు కప్పి జ్ఞాపకలను ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకూబ్ రెడ్డి, అర్జున్ సాగర్, సంపత్రా,జకుమార్, బద్రీనాథ్, చంద్రమౌళి, సాదిత సరస్వతి, నజీమా పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

సీఎం కప్ క్రీడలను ఉత్సాహవంతులైన మండలంలోని క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 15వ తారీకు నుండి 17వ తారీకు వరకు మండల స్థాయి క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం, నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలలో మండలంలోని ఉత్సాహవంతలైన క్రీడాకారులు (పురుషుల, స్త్రీలు) 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల లోపు వారు పాల్గొనవలసిందిగా కోరారు. ఆడవలసిన క్రీడాకారులు వారి పేర్లను మీ గ్రామపంచాయతీ కార్యదర్శి వద్ద నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని రాష్ట్రస్థాయిలో బహుమతుల ప్రధానం మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 75000, మూడవ బహుమతి 50,000 ఉంటుందని తెలిపారు. సీఎం కప్ విజయవంతం చేయుటకు సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ గ్రూపులు, ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ తక్కెలపెల్లి రవీందర్ రావు తల్లి తక్కెలపల్లి ఆగమ్మ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా, వారి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నాయకులు బత్తిని శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు గొర్రె కవిత రవి, ముచ్చ యాదగిరి రావు, కోరే సుధాకర్, బూస అశోక్, కాస ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు తెలిపిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న...

నవతెలంగాణ-నల్లబెల్లి

అనారోగ్య సమస్యలు తట్టుకోలేక మండలంలోని దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన సంగి మొగిలి-శారద కుమార్తె స్వాతి(20) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా ఆదివారం దస్తగిరిపల్లె గ్రామంలోని స్వగృహంలో స్వాతి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి 5000 ఆర్థిక సహాయాన్ని జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అందించారు. ఆమె వెంట మండల బిఆర్ఎస్ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మండల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం

బీజేపీ సీనియర్ నాయకుడు పరమేశ్వర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేట్ వరంగల్ 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లో బిఆర్ఎస్ నాయకులు గుడిసె కూల్చి నిర్మించిన బిఆర్ఎస్ జండా గద్దెను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర డిమాండ్ చేశారు. ఆదివారం ఎంహెచ్ నగర్‌లో బాధిత కుటుంబంతో కలిసి బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ ఎంహెచ్ నగర్‌కు చెందిన దామెర మైబూబి గత 17 సంవత్సరాలుగా గుడిసె వేసుకొని నివాసం ఉంటుందని, వ్యక్తిగత పనిపై తన తల్లి గారి ఇంటికి వెళ్లడంతో టిఆర్ఎస్ నాయకులు గుడిసెలు కూల్చి టీఆర్ఎస్ జెండా గద్దె నిర్మాణాన్ని చేపట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్పొరేటర్ సురేష్ జోషి అండతోనే స్థానిక టిఆర్ఎస్ నాయకులు పేదల భూములు ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేపట్టి, మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిర్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ 13వ డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం నాయకులు మార్టిన్ లూథర్, మాదాసి రాజు, నవీన్, కోమాకుల నాగరాజు, బైరి హరీష్, గోవింద్ సింగ్, కోట సతీష్, పిట్ట సరస్వతి, అనిత, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలి

నవతెలంగాణ-బయ్యారం

ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని ఎంఎస్ మండల కోఆర్డినేటర్ సంగ పొంగు శ్రీను అన్నారు. ఆదివారం మండలంలోని ఇర్సులాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ గత 29 సంవత్సరాలుగా పోరాడుతుందని, రాజ్యాంగంలో పొందుపర్చబడ్డా ఎస్సీ రిజర్వేషన్లను ప్రతీ రాష్టంలో ఒకటి రెండో కులాలు వారిసొంత కుల జనాభా కంటే అదనంగా పొందుతున్నారని పేర్కొన్నారు. దానివల్ల ఎస్సీలలోని ప్రతి కులానికి రావాల్సిన న్యాయమైన వాటా దాక్కడం లేదని, అందువల్ల విద్య, ఉద్యోగం, సంక్షేమం రాజకీయ రంగాలలో ఎస్సీలు వెనుకబడి పోతున్నారన్నారు. ఈ విధానాన్ని సరిచేసి ఎస్సీలలోనీ ప్రతి కులానికి న్యాయం జరిగేలా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలం నాయకులు వడ్డురి సారయ్య, ఎంఎస్ఎఫ్ పదిశాల రమేష్, జినక రవి, సాయి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గంలోని అన్ని బీటీ రోడ్ల రెన్యువల్‌తో పాటు, నూతన రోడ్ల నిర్మాణం కోసం 250 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మండలంలోని గిర్నిబావి ప్రధాన రహదారిపై జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి, త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే నిర్మాణ పనులను మానిటరింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పెద్ది సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని, కొన్ని కారణాల చేత ఇంకా అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న రోడ్లన్నీ త్వరలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తండాల్లోవంద శాతం రోడ్ల నిర్మాణం చేపట్టి, మార్క్ సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ కామిశెట్టి ప్రశాంత్, కాట్ల భద్రయ్య ముదురుకోలా కృష్ణ, ముత్యాల స్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మండలంలోని చలపర్తి గ్రామంలో జరిగిన ప్రవళిక-అరవింద్ రెడ్డిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొల్లెన రాజయ్య తండ్రి గొల్లెన పెద్ద బక్కయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొమండ్ల రమణారెడ్డిని పరామర్శించారు.

వ్యాపార రంగంలో కష్టపడి పైకి రావాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బేకరీ షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో చీకటి సురేష్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ షాపును ముద్దం వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరసమైన ధరలతో వినియోగదారులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కోటగిరి సంతోష్ గౌడ్,.ఖానాపురం ఉప సర్పంచ్ చీకటి శ్రీధర్, జర్నలిస్టులు బూరుగు శ్రీకాంత్ గౌడ్, మాచర్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు మార్క శ్రీనివాస్ గౌడ్,గుండా సురేష్, భాస్కర్, గూడెల్లి సోమనర్సయ్య, బేకరీ షాపు యాజమాని చీకటి సురేష్-దివ్య దంపతులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-గార్ల

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, వైస్ ఎంపిపి కట్టబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఐ అధ్వర్యంలో ఆదివారం వరి కల్లాల వద్ద అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత వారం రోజులుగా గాలి దుమారం,భారీ వర్షాలు రావడం వలన యాసంగి వరి పంటలు పండించిన రైతాంగం ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులు కల్లాలలో ఆరబోసిన వడ్లు కూడా అకాల వర్షాల వలన తడిసి ముద్దవుతున్నాయని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అందోళనలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,నాయకులు శ్రీనివాస్, రమేష్, జనార్ధన్, సుధాకర్ రెడ్డి, బిక్షమయ్య, మాగం లోకేష్, రాంబాబు ,సదా రంజన్ తదితరులు ఉన్నారు.

కేసముద్రం నుండి వేములవాడకు బస్సు సర్వీసు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడకు కేసముద్రం మీదుగా నేటి నుండి ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభిస్తున్నారని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న తెలిపారు. కేసముద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో వేములవాడకు బస్సు సర్వీసు ప్రారంభించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ జలగం విజయ్‌ను కోరినట్లు చెప్పారు. ఈ మేరకు వేములవాడకు బస్సు సర్వీసు ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ రాజన్న భక్తులు ప్రయాణికులు ఈ నూతన బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వీరన్న కోరారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి : ఎంపీ కవిత



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే అది కెసిఆర్‌తోనే సాధ్యమని మహబూబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. మండలంలోని నర్సింహుల గూడెం గ్రామంలో కొరగుట్ట లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. అనంతరం భారత్ లక్ష్మి మనవరాలు యమునా వివాహానికి హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోజెడ్పీ కో-ఆప్షన్‌మహబూబ్ పాషా,ముత్యం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ముఖ్యమంత్రి కెసిఆర్ 2018లో ప్రకటించిన లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబులు డిమాండ్ చేశారు. నర్సంపేటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయలు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం సాగు మరో నెల రోజులలో ప్రారంభం అవుతుందని అన్నారు. కానీ పంట రుణాలు బ్యాంకులు రైతులకు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారిపై ఆధారపడుతున్నారన్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌ను పాటించి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నాయన్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారన్నారు. వెంటనే రైతులకు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదని, బ్యాంకర్లకు ప్రభుత్వం అదేశాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏఈఓల ద్వారా ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, కడియాల వీరాచారి, బీరం శ్రీనివాస్,కట్కూరి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె అన్వర్, అమరేందర్ రెడ్డి, బిల్ల భూపాల్ రెడ్డి, నాంపెల్లి కేశవులు, గంగారపు లింగయ్య శివరాత్రి సాంబయ్య,గొర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌కు పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది, క్షేమంగా వచ్చిన తనను నియోజక వర్గ ప్రజా ప్రతినిధుల కో ఆర్డినేటర్ ఎంపిటిసిల జిల్లా నాయకులు గన్ను నర్సింహులు ఆదివారం పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ - నడికూడ

గుడంబా అమ్ముతున్న వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు పరకాల ఎస్సై శివకృష్ణ తెలిపారు. ఆదివారం ఉదయం కానిస్టేబుల్ బి రాములు, దేవేందర్, కృష్ణ కుమార్ మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహించారు. మండలానికి చెందిన కొరిమే భాస్కర్ ముదిరాజ్ వ్యవసాయ కూలీ చౌటుపర్తి గుట్టల మధ్యలో అనుమానాస్పదంగా కనపడగా పట్టుకునేందుకు వెళ్లారు. వారిని చూసి పరిగెత్తుతుండగా వెంబడించి పట్టుకుని విచారించగా గుడంబా అమ్ముతున్నట్లు తెలిసింది. వెంటనే అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్ రాములు, కృష్ణకుమార్, దేవేందర్‌ను ఎస్ఐ అభినందించారు.

సనాతన యోగమే సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని

నవతెలంగాణ - ములుగు

సనాతన యోగమే సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని శ్రీ గురు యోగాలయం ట్రస్ట్, ములుగు కె శివ కృష్ణ సహకారంతో ఆదివారం ఉచిత యోగ శిక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించారు. సనాతన యోగమే సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని, సకల అనారోగ్య నివారిణి అని, ప్రతీ నెలా మొదటి ఆదివారాన్ని మన ములుగులో ఒక ఆరోగ్య పండగలా జరుపుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ గురు యోగాలయం ట్రస్ట్ వ్యవస్థాపకుడు కె శివ కష్ణ నిర్వహిస్తున్నారు. మన ములుగులో ప్రతీ నెల మొదటి ఆదివారం ఉదయం 6 గం నుండి 8 గం వరకు ఉచిత యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ములుగు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సమాన రాజకీయ వాటానే లక్ష్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

సబ్బండ వర్గాల ప్రజలకు సమాన రాజకీయ వాటా ఇవ్వడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యం అని ఆ పార్టీ మండల అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బీఎస్పీ నాయకులు హైదరాబాదులో నిర్వహిస్తున్న తెలంగాణ భరోసా బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతితోనే సమ సమాజ స్థాపన సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బహుజన సమాజ్ పార్టీ ఆలోచన విధానాలపై ప్రజలు మక్కువతో ఉన్నారని రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధిస్తామని నమ్మకంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

వివాహ వేడుకల్లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంం మండలం బొమ్మాపూర్ గ్రామంలో శ్రీమందలగిరిమంగళగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చీర్ల సంజీవ రెడ్డి పుత్రిక మనూష- లక్ష్మణ్ రెడ్డి ల వివాహ వేడుకల్లో ఆదివారంపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధుకర్‌ఆయన వెంట సర్పంచ్ పద్మ రవీందర్ రెడ్డిమండల వైస్ ఎంపీపీ పుష్పలత లక్ష్మారెడ్డిటిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావుపార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు

శుభకార్యాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- మహదేవపూర్

మహదేవపూర్ మండలం రాపల్లికోట ఎనకపల్లి గ్రామాలలో పలు శుభకార్యాలలో జెడ్పిటిసి భర్త గుడాల శ్రీనివాస్ ఆదివారం పాల్గొన్నారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాపల్లి కోట గ్రామంలో బల్ల పోచయ్యకూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎనకపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుని కూతురు కర్ణ వేదనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీను బాబు

నవతెలంగాణ - కాటారం

గారెపల్లి ఏవిఎస్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మంథని ఎమ్మెల్యే దుద్దుల్ల శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని శంకరం పల్లి గ్రామానికి చెందిన సుంకే కార్తిక్ మిధున వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, శంకరంపల్లి సర్పంచ్ అశోక్ కుమార్, నాయకులు కోటి చింతల రామ్మోహన్రావు, సాగర్‌రావు, రాజావీరు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వదం

మహాదేవపూర్ :మహాదేవపూర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో శనివారం రాత్రి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజాబాబు జెట్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకంఅశోక్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే గండ్ర పర్యటన

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం మండలంలోని రైతు వేదికలో పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పత్తిపాక మార్కెట్ యార్డ్ వద్ద వరి ధాన్యం, మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎంపీపీ కోరారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా పాల్గొని, ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. అనంతరం గుల్బర్గా జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే తో కలిసి పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులు పేరు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పలిమెల

మండలంలోని గ్రామ పంచాయతీలో ప్రతిభావంతులైన క్రీడాకారులుంటే వెంటనే పలిమెల మండల అధికారి ప్రకాష్ రెడ్డికి క్రీడా సర్టిఫికేట్ ఇచ్చి పేరు నమోదు చేసుకొని జాతీయ అంతర్జాతీయ విభాగాల్లో గెలుపొందాలని ఎంపిపి కుర్సం బుచ్చక్క అన్నారు. ఆమె వెంట ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తహాసీల్దార్ శ్రావంతి ఉన్నారు.

చట్ట సభలకు పంపిస్తే ప్రజల తరఫున పోరాడుతాం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజలు చట్టసభలకు పంపిస్తే ,ప్రజల తరపున పోరాడుతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ఎలుకతుర్తి భీమదేవరపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో, మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి చాడ మాట్లాడతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని ఆయన అన్నారు. రాబోయే



కాలంలో బిజెపికి తెలంగాణలో ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ గాని, డబుల్ బెడ్ రూమ్ గాని, దళితులకు మూడెకరాల భూమి గానీ, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు నేనే చేశామని కేటీఆర్ అనడం సరి అయింది కాదని, వరద కాల నిర్మాణంలో సిపిఐ ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. ముందు నుండి వామపక్ష పార్టీలు పార్టీలుఉద్యమాలు నడిపిందని ,మా పోరాటాల ద్వారానే, వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశాడని, లక్ష ఎకరాలకు నీరు ఇచ్చింది సిపిఐ పోవటం వలన అని తెలిపారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని, తప్పుడు సంకేతాలు చేయకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, వెంకటరమణ, శనిగరం రాజ కొమురయ్య, నిమ్మల మనోహర్ ,గడ్డం రాజనర్సు ,తండముండయ్య, మర్రిపల్లి తిరుమల, సూర మొగిలి, భాస్కర్ రెడ్డి, విజయ ,తిరుమల ,విజయ్,కంచర్ల సదానందం, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

వస్తువుల ప్రామాణికాలపై అవగాహన కలిగి ఉండాలి

దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్


నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వినియోగదారులు వస్తువుల ప్రామాణికాలపై అవగాహనా కలిగి ఉండాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. ఆదివారం హన్మకొండ రాంనగర్ లో జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఏర్పాటు చేసినా వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన ప్రసంగించారు. మే 9 , 10 తేదీలలో భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ ,(బి ఐ ఎస్) జాతీయ స్థాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ట్రైనింగ్ ఫర్ .స్టాండర్డ్స్ (ఎన్ఐటీఎస్) నోయిడాలో రెండు రోజుల బిఐఎస్ నిర్దేశించిన ప్రామాణికాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారికంగా తనకు ఆహ్వానం అందినదని తెలిపారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో అవగాహనా, చైతన్య కార్యక్రమాల నిర్వహణపై శిక్షణ ఉంటుందని తెలియచేసారు. జాతీయ స్థాయిలో శిక్షణ అనంతరం దేశమంతటా బీఐఎస్ స్టాండర్డ్స్‌పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిచండం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే బి ఐ ఎస్ పై అవగాహనా పెపొందించుటకు విద్య సంస్థలలో హై స్కూల్ , కాలేజీ స్థాయిలో 50 మంది విద్యార్థులతో స్టాండర్డ్ క్లబ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, నిర్వహిస్తారని తెలియచేసారు. సిసిఐ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, తెలంగాణ అధ్యక్షులు మొగిలిచెర్ల సుదర్శన్, సౌత్ స్టేట్స్ జాయింట్ సెక్రటరీ రాజేందర్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

మృతుని కుటుంబాని కి పోలీసుల చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి



ఇటీవల ఐదు రోజుల క్రితం ఏటూర్ నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో జీడి బాబు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏటూర్ నాగారం రెండవ ఎస్సై ఇంద్రయ్యతో పాటు మరణించిన కాటాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ చెట్టుపెల్లి రాజు కుటుంబాన్ని పస్రా సర్కిల్ ఇన్స్పెక్టర్ వంగ శంకర్, ఏటూర్ నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రాజు, తాడ్వాయి స్థానిక ఎస్సై చావళ్ళ వెంకటేశ్వరరావు, అటాచ్డ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఏటూర్ నాగారం ఎస్సై రమేష్, తాడ్వాయి పోలీస్ సిబ్బంది కలిసి వచ్చి మతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి దశదిన కర్మకు 15 వేల రూపాయల నగదు, ఒక క్వింటా బియ్యం, 5 కేజీల కందిపప్పు, ఐదు కేజీల నూనె, ఇతర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చెట్టుపెళ్లి రాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ మాజీ ఎంపిటిసి దానక నరసింగరావు, నాయకులు మేడిశెట్టి ఆనందం, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ నాయకుల దాడి అమానుషం : కాంగ్రెస్

నవతెలంగాణ - శాయంపేట

అన్యాయానికి గురైన పేద ప్రజల పక్షాన నిలబడిన టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం అమానుష చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండల పరిధిలోని రామకష్టాపూర్ (టి) గ్రామానికి చెందిన దళిత కాలనీలోకి చెందిన మాలల ఇండ్ల స్థలాలను అక్రమంగా మాజీ ఎంపీపీ రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో, బాధితుల పక్షాన సతీష్ గౌడ్ నిలబడి పోరాటం చేస్తుంటే రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడి అతన్ని చంపే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ అధికార పార్టీ బలంతో పేదల ఇండ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాక, ప్రతిపక్ష నాయకులపై దాడికి పాల్పడ్డారని, స్నేహలత నరేష్ దంపతులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, మారపల్లి రాజు, కట్టయ్య, ఎండి రఫీ పాల్గొన్నారు.

తునికాకు బోనస్ డబ్బులు ఎప్పుడు ఇస్తారు ?

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో 2013 నుండి ఇప్పటివరకుతునికాకు బోనస్ పైసలు ఇవ్వలేదని, ఎప్పడిస్తారని తునికాకు కూలీలు ప్రశ్నిస్తున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు తునిగాకు కళ్లెదారులు కూలీల వద్ద ఆధార్ కార్డు బ్యాంకు పాసుబుక్ జిరాక్సు తీసుకువెళ్లి నెలలు గడుస్తున్నా ఇంతవరకు డబ్బులు రాలేదని వాపోతున్నారు. ఇప్పటివరకు రెండు మూడు సార్ల జిరాక్సు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఫారెస్ట్ అధికారులు తునికాకు బోనస్ పైసలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత రేంజ్ ఆఫీసర్ నువివరణ కోరగా 2013 సంవత్సరానికి సంబంధించిన2013 సంవత్సరం సంబంధించిన బోనస్ పైసలు వచ్చినట్టు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, కలేదార్లు బీట్ ఆఫీసర్లు కూలీల వివరాలు ఇప్పుడిప్పుడే ఇస్తున్నారని, పూర్తి వివరాలు రాగానే వారి ఖాతాలో బోనస్ పైసలు జమ చేస్తామని రేంజర్ తెలిపారు.



విద్యుత్ భద్రతా వార్షికోత్సవం ముగింపు

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యుత్ భద్రత వార్షికోత్సవం ముగింపు కార్యక్రమం మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట ఆదివారం ఉపకేంద్రంలో ఆదివారం నిర్వహించారు. మహదేవపూర్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ.. రైతులు విద్యుత్ పరికరాలు వాడే ముందు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యుత్తు పొదుపు వాడుకోవాలని కోరారు. విద్యుత్ ఉద్యోగుల కార్యనిర్వహణ అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి, సర్పంచి సత్యాసాగర్, మాజీ ఎంపిటిసి కిష్టయ్య అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

తోలంగాణ భరోసా బహిరంగ సభకు విద్యార్థులు

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బి ఎస్ పి పార్టీ జాతీయ అధ్యక్షుడు యూపి మాజీ ముఖ్యమంత్రి బెహన్జీ మాయావతి ముఖ్యఅతిథిగా హైద్రాబాద్ సరూర్ నగర్‌లో జరుగు తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ భరోసా బహిరంగ సభ బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కెయూ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఆదివారం తరలివెళ్లారు. సుమారు50 మందివిద్యార్థులు తరలివెళ్లారు. బిఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు కట్కూరి సునీల్,కె.యూ అధ్యక్షుడుమాసం సల్మాన్ సాయి కుమార్ శ్రవణ్ ఉన్నారు.

ఈఎంఆర్ సంస్థ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

ములుగు, జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 11వ తేదీ నుండి ధరఖాస్తు లను ఆహ్వానించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్ , జిల్లా ఎగ్జిక్యూటివ్ జి. చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్థులు తమ ఓరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్ ను తీసుకురావాలని తెలిపారు. 10వ తరగతి పాసై, 23 నుండి 35 సంవత్సరాలు కలిగిఉండాలన్నారు. ఎల్ఎంవి లైసెన్స్ కలిగి, కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూ హనుమ కొండ హనుమకొండ కలెక్టరేట్ జీ వి కే ఈ ఎమ్ ఆర్ ఐ 108 ఆఫీసు నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంకా పూర్తి వివరాలకు 9100799258/ 9494922771 నంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు.

డీఎంఎఫ్టీ-2023 నిధులు మంజూరు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలానికి డీఎంఎఫ్టీ నిదులు మంజూరు చేసినందుకు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భూపాలపల్లి జడ్పీ చైంపర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌కు పార్టీ మండల అధ్యక్షులు కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, పలిమల అధ్యక్షులు తిరుపతి, పలిమెల సర్పంచ్ పుష్ప తిరుపతి, సండ్రుపల్లి సర్పంచ్ జాడి సురేందర్ పలుకుల సర్పంచి మానే లక్ష్మయ్య ఆదివారం ధన్యవాదాలు తెలిపారు మహాదేవపూర్ మండలం నాగేపల్లిజి పల్లె ప్రకతి వనానికి లైటింగ్ సరఫరా కు రూ.3.50 లక్షలు, సండ్రుపల్లి పల్లె ప్రకతి వనం, డంప్ యార్డుకు లైటింగ్ సరఫరా, పెన్సింగ్‌కు రూ.4.50 లక్షలు, కుంట్లం అంగన్ వాడీలకు కాంపౌండ్ వాలా నిర్మాణం రూ.4.00 లక్షలు, అంబట్ పల్లి బింగి రామచంద్రు ఇంటి నుండి బాధుల్లా బాపు ఇంటి వరకు సీసీ రోడ్డుకు రూ.5.00 లక్షలు పలిమెల మండలం బొడాయి గూడెం లక్ష్మీదేవి ఆలయానికి బ్యాలెన్స్ నిర్మాణ పనులు రూ.5.00 లక్షలు మంజూరయ్యాయి.

దరఖాస్తుల స్వీకరణ : జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ఆదేశముల మేరకు తదుపరి విద్యా సంవత్సరము 2023-24 నుండి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల ప్రిమేట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో అడ్మిషన్లు పొందగలరనీ జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి లక్ష్మణ్ ఆదివారం తెలిపారు. అర్హులైన విద్యార్థులు అన్ లైన్లో https://bchostels.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకొవచ్చున్నారు. ప్రస్తుతం చదువుచున్న తరగతి బోనాఫైడ్ సర్టిఫికేట్,ఆధార్ సర్టిఫికేట్, గత సంవత్సరము పూర్తి చేసిన తరగతి మార్కుల మేమో, కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోను సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సంబధిత అధికారిని సంప్రదించాలని తెలిపారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆక ఓంకార్ బార్య ప్రవంతి ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రవంతి మతికి గల కారణాలను ఓంకార్ ను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా అన్ని వేలలా అండగా ఉంటానని ఏ అవసరంవచ్చినా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కోరం సంతోష్, చిల్కమర్రి రాజేందర్, అబ్బు శ్యాం, ప్రహ్లాద్ యువసేన నాయకులు కట్కోజు ప్రశాంత్, గుండు రాజేష్, కోరం వెంకటేశ్వర్లు, చిల్కమర్రి భాస్కర్, బంటు విజయ్, అర్జున్, నరేందర్, శ్రీను, బాలకష్ణ, గణేష్ పాల్గొన్నారు

అన్నదానం మహాదానం

నవతెలంగాణ- హనుమకొండ

ఆదివారం హనుమకొండ హంటర్‌రోడ్ న్యూ శాయంపేటలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయుని భక్తులకు స్థానిక నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త కొల్లూరి ఆదిత్య సాయి భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని దానాల్లోకెల్లా అన్నదానమే గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు మరియు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీదేవర పూజారుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా కోట నర్సింగం

నవతెలంగాణ - ములుగు

శ్రీ లక్ష్మీ దేవర పూజారుల సంఘం జిల్లా కమిటీనీ ఆదివాసి నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ అధ్యక్షతన ఆదివారం గట్టమ్మ దేవాలయం వద్ద ఎన్నుకున్నారు. ఆదివాసి నాయకపోడ్ ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ దేవరల పూజారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా కోట నర్సింగంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడ్ లను రాజకీయ ఓటు బాంక్ కోసం ఉపయోగిం చుకుని వెనెక్కి నెట్టి వేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ నాయకపోడ్‌ల ఆరాధ్య దైవం లక్ష్మి దేవరాలు 18 ఉన్నాయని అన్నారు. వారి సంప్రదాయాలు రోజు రోజుకి దిగజారి పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 7వేలకు పైగా నాయకపోడ్ కుటుంబాలు ఉన్నాయన్నారు. విద్య లోను రాజకీయాల్లోనూ ఆర్థికంగాను వెనుకబడి జీవనాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు తమ అభివద్ధికి తోడ్పడాలని అన్నారు. ఆదివాసీవాసి నాయకపోడ్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్లు ఆదివాసీ నాయకుడు లక్ష్మీ దేవర్ల పూజారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గంట బుచ్చిమలు, గంట లక్ష్మణ్, కోట నరసింహం, ఉపాధ్యక్షులు తోకల సమ్మయ్య, గండపల్లి నాయుడు, హారిక గంగ భవాని, హారిక లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా దయ్యం లక్ష్మణ్, కార్యదర్శులుగా గుర్రం లక్ష్మీనారాయణ, గుండ్ల హరిబాబు, ఆవుల పోతురాజు, కొత్త సదయ్య, అనుముల సర్వేశ్, సహకార దర్శులుగా ఎర్నేని రాజశేఖర్, డబ్బుల దామోదర్ రెడ్డి, నాగరాజు బత్తుల చంద్రశేఖర్, ఆవుల లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శిగా సంకుర్తుల భీమయ్య, కోశాధికారిగా హారిక కష్ణారావు, సభ్యులుగా కోట అంజయ్య, చిర్రసలేందర్ బొమ్మిన రామచందర్, ఆర్క సమ్మయ్య, పంది అర్జున్, నవీన్, బత్తుల చిన్న నర్సింగం, పూల రమేష్ ,మల్లు చిన్నస్వామి, తదితరులు 50మంది, లక్ష్మీదేల పూజారులు పాల్గొన్నారు.

భూమి పూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కాటారం

మున్నూరు కాపు కాటారం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మున్నూరు కాపు కాళేశ్వర నిత్య అన్నదాన సత్రం భూమి పూజ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జరగబోయే భూమి పూజ కార్యక్రమానికి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు పనిచేయాలని మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు సూచించారు. సంఘంలో ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటూ సంఘం బలోపేతానికి కషి చేయాలని అన్నారు. కాపు సంఘం ల వారికి ఎవరికైనా ఆపద వచ్చిన తోడుగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయంగా చట్టసభలలో తగిన ప్రాధాన్యం కలగడం లేదన్నారు. మున్నూరు కాపు కులస్తులంతా కలిసికట్టుగా ఉంటే రాష్ట్రంలో నిర్ణయాధికారం మనకే దక్కు తుందని ఇకపై మున్నూరు కాపులు ఐక్యమత్యంతో కలిసి ముందుకు సాగాల న్నారు. మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటుకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ప్రెసిడెంట్ బండి సంజీవ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దబ్బేట మహేష్ ట్రస్ట్ సభ్యులు చింతపండు మహేందర్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు సాగర్ల రాజు భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, పసుల రామచందర్, చీమల శీను, తిరుపతి, బొల్లం సతీష్, ఫిరంగి రమేష్, కొట్టే జనార్ధన్ , మేకల హరీష్ తదితరులు పాల్గొన్నారు



బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవం విజయవంతం

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాంపూర్ గ్రామ ప్రజలంతా ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురుచూసిన అపూర్వ ఘట్టం బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. వేద రిత్వికులు నిర్ణయించిన నిర్ణయిత సమయానికి బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం జరిగింది, వేలాదిమంది భక్తజన సమూహం కరతాల ధ్వనుల మధ్య అపూర్వ ఘట్టం కార్యక్రమం ముగిసింది. మూడు రోజులుగా ఇలాంటి అపశతి చోటు చేసుకోకుండా బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం ముగియడంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాత్మక కార్యక్రమం అనేది ఒక ప్రతిష్టాత్మక దైవకార్యం దీనిపై ఒకరు ఆపాలని మరొకరు హైకోర్టులో వాదనలు వినిపించారంటే దీని వెనక ఎంత కథ ఉందో ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది. ఏది ఏమైనా పోలీసు బందోబస్తు మధ్య ఇలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా కార్యక్రమాన్ని నిర్విఘ్నముగా పూర్తి చేశారు. సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటల వరకు పొలిమేర బలి కార్యక్రమాన్ని సంబంధిత నిర్వాహకులు తంతు పూర్తి చేశారు. 11 గంటలకే విశ్వబ్రాహ్మణులు ముత్యాలమ్మ బోనాలు చెల్లించగా సాయంత్రం 6 గంటల నుండి మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు చెల్లించారు. సోమవారం వనభోజనాల కార్యక్రమంతో బొడ్రాయి మహెూత్సవ కార్యక్రమం పూర్తిస్థాయిలో పూర్తవుతుంది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు. పూరి విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలుపుతూ రెండు లక్షలు ఒక లక్ష 50వేల రూపాయల పైబడి చెల్లించిన వారిని పేరుపేరునా వేదిక మీదికి పిలిచి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులందరూ నిర్విరామంగా కత నిశ్చయంతో పనిచేసి కార్యక్రమం నిర్వహణలో పాత్రులైన వారందరినీ పేరుపేరునా పిలిచి సన్మానించారు.

ప్రియాంక గాంధీ సభకు తరలి రండి

నవతెలంగాణ-వేలేరు

ఈనెల 8న సరూర్నగర్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరుద్యోగ నిరసన సభకు ప్రియాంక గాంధీ విచ్చేస్తున్న క్రమంలో నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలిరావాలని వేలేరు ఉపసర్పంచ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మోసాలతో పాలన కొనసాగిస్తుందన్నారు. నిరుద్యోగులను పేపర్ లీకేజీలతో మోసాలతో పాల్పడుతుందని. నిరుద్యోగుల జీవితాల్లో చీకటి నింపుతున్న ఈ ప్రభుత్వంలో చీకటిలోకి పంపించడానికి ప్రతి నిరుద్యోగి సైనికుల్లా తరలిరావాలన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన నిరుద్యోగ నిరసన సభకు మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో అక్కల ప్రశాంత్ సలీం మాలిక్ కరుణాకర్ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.